SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND HYDERABAD

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
సాలు చందా 10—00
అర్ధ సంవత్సర చందా 5—00
3 నెలల చందా 4—50

భారతి (సారస్వత మాసపత్రిక)
సాలు చందా 12—00
అర్ధ సంవత్సర చందా 6—00
విడిప్రతి 1—00

# ఆంధ్రపత్రిక

Regd: No. H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 58, సంచిక 222

"ఆంధ్రపత్రిక" చందా రేట్లు

| | మామూలు చందా | రాయితీ చందా |
|---|---|---|
| ఒక సంవత్సరం | 38—00 | 16—00 |
| ఆరు మాసాలు | 19—00 | 23—00 |
| మూడు మాసాలు | 9—50 | 11—50 |
| ఒక మాసం | 3—25 | 3—85 |

విజయవాడ, మంగళవారం 15-11-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు · 10 పైసలు

# ఇరాన్ కుఇచ్చేఆయుధాలుపాకిస్తాన్ కుబదిలీకాకుండా ఏర్పాటు

## అమెరికా స్పష్టమైనహామీఇచ్చినట్లు లోక్ సభలో శ్రీ చాగ్లా ప్రకటన

### అధునాతన ఆయుధాల సేకరణకు పాక్ ప్రయత్నంపై పార్లమెంటు సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబర్ 14: తమ ఒప్పందల లేకుండా, తాము యిచ్చిన ఆయుధాలను ఒక దేశం నుంచి మరొక దేశానికి బదిలీ కానివ్వమని అమెరికా ఖచ్చితమైన, విస్పష్టమైన హామీ యిచ్చిందని, విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు లోక్‌సభలో చెప్పారు.

విదేశవ్యవహారాలమంత్రిగా నూతన బాధ్యతలు స్వీకరించినవెంటనే ఆయన సభలో, అమెరికా యిచ్చిన ఫైటర్ విమానాలను, బజూకా రాకెట్లను ఇరాన్ పాకిస్తాన్‌కు మళ్ళించే యత్నం అవకాశంపై సభ్యులు ఆందోళనతో అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చారు.

ఈ రాకెట్లు, విమానాలు పాకిస్తాన్ చేరవని అమెరికా హామీ ఏదైనా యిచ్చిందా అని శ్రీ సురేంద్రపాల్‌సింగ్ ప్రభృతులు అడిగారు.

ఈ విషయం అమెరికా ప్రభుత్వంతో భారత్ ప్రభుత్వం తప్పకుండా చర్చిస్తుందని శ్రీ చాగ్లా జవాబిచ్చారు.

శ్రీయుతులు హిరేన్‌ముఖర్జీ, హేమ్ బారువా, నాథ్ పాయ్, శ్రీమతి సావిత్రిగౌరీ ప్రభృతుల మళ్ళీ అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ, ఆయుధాల కొనుగోలుకై పాకిస్తాన్ ప్రపంచమంతటా ప్రయత్నిస్తున్నదనీ, తన బలాన్ని అభివృద్ధి చేసుకొంటున్నదనీ ప్రభుత్వం దృష్టికి వచ్చినదని మంత్రి అన్నారు. దానికి మనం యివ్వగల సమాధానం మన సైనిక శక్తి ని పెంపొందించుకొనటమేనని ఆయన చెప్పారు.

తిరిగి దాడి చేస్తే, భారత్ తనను తాను రక్షించుకొనగల శక్తి కలిగివుందా అని శ్రీ మహావీర్‌త్యాగి అడగ్గా రక్షణమంత్రిత్వ శాఖలో వున్నవారు ప్రమాదాన్ని గుర్తించి దానిని ఎదుర్కొనటానికి సిద్ధంగానే వున్నారనటంలో తనకెట్టి సందేహమూ లేదని శ్రీ చాగ్లా జవాబిచ్చారు.

అమెరికా, ఇరాన్‌కు కొన్ని సూపర్‌సానిక్ ఫైటర్‌విమానాలు సమ్మయి చేస్తున్న విషయం భారత్‌కు తెలుసునీ, విమానాల నుంచి విమానాలపైకి ప్రయోగించదలిచిన రాకెట్లను కూడా సమ్మయి చేయవలసిందని ఇరానీ అమెరికాను కోరిందని శ్రీ చాగ్లా చెప్పారు.

పాకిస్తాన్ సాగిస్తున్న ఆయుధాల సేకరణవల్ల భారత్‌కు ఏర్పడగల ప్రమాదాన్ని ప్రభుత్వం అమెరికాకు పదేపదే తెలియజెప్పిందనీ, గ్రాంటుగానగానీ, అప్పుగానగానీ యిచ్చిన ఆయుధాలను తమ అనుమతిలేకుండా మూడవ దేశానికి బదిలీ చేసే వీలు లేదని అమెరికా హామీ యిచ్చినదని ఆయన అన్నారు.

ఈ షరతు నెరవేర్చవలసిందని అమెరికా పట్టుబట్టినట్లు కనిపిస్తున్నదని, అందువల్ల అమెరికా మరొక దేశానికి సమ్మయి చేసిన ఆయుధాలు పాకిస్తాన్‌కు చేరవని భారత్ విశ్వసించిందనీ ఆయన వివరించారు.

ఈ విషయంలో ప్రభుత్వం అమెరికా హామీలపై విశ్వాసం ఉంచగలదా అనీ, కేవలం అమెరికానే నమ్ముకోకుండా ఇరాన్ పలెభారత్‌కూడా యితర దేశాలను నేరుగా కలుసుకొనగలదా అని శ్రీ ముఖర్జీ ప్రశ్నించారు.

శ్రీ నాథ్‌పాయ్, వ్యూహవిషయాల అధ్యయన సంస్థ యిటీలో చేసిన 'మదింపును ప్రస్తావిస్తూ, భారత్‌తో పోరులో పాగొట్టుకున్న వాటికన్నా ఎక్కువ ఆయుధాలను పాకిస్తాన్ తిరిగి సమకూర్చుకున్నట్లు ఆ అంచనాలు తెలుపుతున్నవన్నారు.

పాకిస్తాన్‌తో స్నేహం గల దేశాలకు సమ్మయి చేస్తున్న ఆయుధాల విషయంలో అమెరికా చాలినంతగా హామీ యిచ్చిందా అని శ్రీమతి నిగామ్ అడిగారు.

ఈ విషయంలో సంబంధం వున్న అని దేశాలతోను భారత్ సంప్రదించిందనీ, మన బలమే మనకు ప్రధానమని శ్రీ చాగ్లా జవాబిచ్చారు.

## కలకత్తా సమీపంలో కర్ఫ్యూ విధింపు

### అల్లరి మూకలపై పోలీసుల కాల్పులలో ఇద్దరు మృతి

కలకత్తా, నవంబరు 14:— కలకత్తా నగరం పొలిమేరలలో గల మీటీయా బురుజు పోలీసుస్టేషను ప్రాంతంలో 24 పరగణాల జిల్లా చీకటిపడే వేళ నుంచి తెల్లవారేవేళ వరకు అమలులో వుండే విధంగా ఇవేళ కర్ఫ్యూ విధించారు.

విస్తృతార్థంకాలం,ఇవేళ ప్రొద్దున,రెండు విరోధివర్గాల గుర్తు కొట్లాటలు జరిగిన కారణంగా ఈ కర్ఫ్యూ విధించబడింది.

ఈ ఉదయం సంఘర్షణలకు దిగిన మూకలపై పోలీసులు ఈ ప్రాంతంలో కాల్పులు జరిపిన పలితంగా ఇద్దరు మరణించారు.

పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి అల్లరిమూకలను చెదరగొట్టవలసి వచ్చింది.

బుధవారం ప్రాంతంలో కాళికాదేవి పండగ విగ్రహ నిమజ్జనం సందర్భంగా బయలుదేరిన ఊరేగింపుపై అక్కడ ఒక మసీదులోనుంచి వచ్చిన ఒక గుంపు, లాటీలు, బళ్ళు మొదలైన వాటి సహాయంతో దాడి చేయటంతో ఈ అలజడి ప్రారంభం అయిందని 24 పరగణ జిల్లా పోలీసు సూపరింటెండెంటు తెలియజేశారు.

## దేశంలో రైలు ప్రమాదాలు: పాటిల్ రాజీనామాకు ప్రతిపక్షాల పట్టుదల

### సిలిగురి ప్రమాదంపై పార్లమెంటులో చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 14: రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రాజీనామా చేయాలనీ, ఆయనను సస్పెండ్ చేయాలనీ నేడు పార్లమెంట్ ఉభయ సభలలోను ప్రతిపక్ష సభ్యులు కోరారు. ఇటీవల సిలిగురివద్ద జరిగిన ప్రమాదంపై దర్యాప్తు సందర్భంగా సభ్యులు పైరీతిని కోరారు.

ఈ ప్రమాదంలో 14 మంది సైనిక సిబ్బంది మరణించారు.

శ్రీ పాటిల్ కలకత్తా వెళ్లినందున నేడు సభకు హాజరు కాలేదు. ఈ ప్రమాదంపై ప్రకటనను లోక్‌సభలో రైల్వే సహాయ మంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్, రాజ్యసభలో రైల్వే ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ చదివారు.

తమ పదవికి రాజీనామా ఇవ్వడానికి శ్రీ పాటిల్ యిష్టపడకపోయిన పక్షంలో ఆయన కనీసం సభముందుకు వచ్చి ఒక ప్రకటన చేయాలని రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు కోరారు. దీనిపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని సభాధ్యక్షుడు డాక్టర్ జాకీర్‌హుస్సేన్ అన్నారు. గత పన్నెండు నెలలలోను జరిగిన రైలుప్రమాదాలపైన ప్రభుత్వం సమగ్రమైన ఒక ప్రకటన చేస్తే ఉపయుక్తంగా ఉండగలదని కూడా ఆయన చెప్పారు.

సమ్యుల ప్రశ్నలకు డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ సమాధానం యిస్తూ, సిలిగురి ప్రమాదంపైనా, ఇతర ప్రమాదాలపైనా న్యాయ విచారణ జరపడానికి గాని, ఉన్నతాధికార సంఘాన్ని నేయడానికిగాని అంగీకరించలేదు.

కలకత్తాలోని రైల్వే భద్రతకు సంబంధించిన అదనపు కమీషనర్ జరిపిన దర్యాప్తు ఫలితాన్ని యీ సమావేశంలోనే సభకు వివరించగలమని ఆయన చెప్పారు.

సంఘటనవల్ల జరిగిన దర్యాప్తువల్ల రైలు పట్టాలను తొలగించారని చెప్పడానికి అవకాశం ఉన్నట్టు సూచనప్రాయంగా కనిపిస్తోందన్నారు.

రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రాజీనామా చేయాలనీ, లేదా ఆయనను

(మిగతా 2 వ పేజీలో)

### రాజీనామాకు పాటిల్ నిరాకరణ

కలకత్తా, నవంబరు 14: ఇటీవల జరిగిన రైలు ప్రమాదాల దృష్ట్యా తాను రాజీనామా చేయాలన్న సూచనను రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు తీవ్రంగా నిరసించారు. దుష్ట బుద్ధితో విద్రోహానికి పాల్పడిన ప్రజల చర్యలకు తాను లొంగిపోనని అన్నారు.

ఏదో ఒకటి, రెండు తప్పు ఇటీవల జరిగిన రైలు ప్రమాదాలన్ని విద్రోహకార్యలకు జరిగినవేనని ఆయన అన్నారు.

ఇక్కడ గమనించదగిన విషయమేమంటే ఇలు ప్రమాదం జరిగినప్పుడల్లా రైల్వే మంత్రి రాజీనామా ఖ్యాతి కొందరు సూచన చేయడమని, ఇటువంటి వారు ప్రమాదాల ద్వారా ఒక మంత్రిని మార్పు చేయవచ్చునని భావిస్తున్నట్టు కనబడుతున్నదని, అటువంటివి తాను సహించబోనని వారికి స్పష్టం చేయదలచుకున్నానని ఆయన అన్నారు

ప్రమాదం జరిగినపుడల్లా ఎంతో పంచి విలువైన తమ ప్రాణాలను కోల్పోవడం తనకు చాల బాధ కలిగించిందని, అయితే దుష్ట బుద్ధితో విద్రోహులు తలపడిన చర్యలకు తాను లొంగబోనని ఆయన చెప్పారు.

అప్రమత్తంగా వుండి రైల్వే శాఖను భద్రతతో రైల్వే శాఖకు తోడ్పడులనీందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### శ్రీ చవాన్‌కు వీడ్కోలు

న్యూఢిల్లీ, నవంబరు 14 : శ్రీ వై. బి. చవాన్ నేడు రక్షణ శాఖ ఉద్యోగుల వద్ద నుంచి, త్రివిధ దళాధిపతుల వద్ద నుంచి సెలవు తీసుకొని, దేశీయాంగ వ్యవహారాలను చేపట్టారు.

రక్షణ శాఖలోని శ్రీ చవాన్ మందిరంలో సివిల్, మిలిటరీ ఉద్యోగులు ఆయనను కలుసుకొన్నారు.

అనంతరం శ్రీ చవాన్ దేశీయాంగశాఖ ఉన్నతాధికార్లను కలుసుకొన్నారు.

పార్లమెంటులో ప్రస్తావనకు రాగల దేశీయాంగశాఖకు సంబంధించిన ముఖ్య సమస్యలను గూర్చి ఆయన తెలుసుకున్నారు.

## రాష్ట్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

### విశాఖ ఉక్కుఫ్యాక్టరీకై ఆందోళన: రాష్ట్ర స్వతంత్రపార్టీ తీర్మానం

గుడివాడ, నవంబరు 14: ఇతర ప్రతిపక్షాలతో సంప్రదించి వచ్చే ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించే అధికారాన్ని తమ పార్టీ అధ్యక్షునికిమ్మని రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

ఈ కార్యవర్గ సమావేశం నిన్న గుడివాడలో జరిగింది. ఈ సమావేశం ఇంకా యారిగిన తీర్మానాలను ఆమోదించింది.

పార్టీ కోశాధికారిగా శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిని, సంయుక్త కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. నాగభూషణంను ఎన్నుకున్నారు. విజయవాడలోని పార్టీ కార్యాలయానికి శ్రీ నాగభూషణం నిర్వాహకులుగా కూడా వ్యవహరిస్తారు.

పార్టీ తరపున దిన పత్రికను ప్రచురించాలని నిశ్చయించారు.

విశాఖపట్టణంలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకై యిటీవల జరిగిన ఆందోళనలో పోలీసుల అత్యాచారాలను ఖండిస్తూ, కాల్పులవల్ల అనువులు బాసిన వారిపట్లను, క్షతగాత్రులయిన వారిపట్లను సానుభూతివ్యక్తం చేశారు.

ఉక్కుఫ్యాక్టరీకి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీటి. ఎన్. సింగ్, ప్రధానమంత్రి, పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ ఉపనాయకుడు శ్రీ గోపాల రెడ్డి చేసిన ప్రకటనలు స్వర్గీయ లాల్ బహదూర్‌శాస్త్రి యిచ్చిన హామీలకు విరుద్ధంగానే కాకుండా పరస్పర వైరుధ్యాలలో ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ న్యాయమైన కోర్కెకు భంగకరంగా ఉన్నాయనీ పేర్కొన్నారు.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని వెంకొల్పుతామని కేంద్రప్రభుత్వం నిర్దిష్టంగా ప్రకటన చేయాలని కోరారు. తమ యీ న్యాయమైన కోర్కె సఫలమయ్యేవరకు సమైక్యతతో ఆందోళనను జరపాలని రాష్ట్ర ప్రజలను కోరుతూ, యీ విషయంలో

(మిగతా 2 వ పేజీలో

### నేడే శాసనసభ సమావేశం ప్రారంభం

#### ఉద్రేకపూరిత వాతావరణం నెలకొనే సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 14 : రేపు సాయంత్రం నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభ సమావేశాలు కొద్దిరోజుల పాటు జరిగినా, ఉద్రేకపూరిత వాతావరణం లోనే, ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించేటానికి వుండేట్టు సూచనలు కనిపిస్తున్నవి. ఈ సమావేశాలు వారం, పది రోజులకు మించి పోవచ్చు. ప్రతిపక్ష నాయకులు ఈవేళ పాయింత్రము ఆరుగంటలకు సమావేశం అవుతున్నారు. స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ లచ్చన్న రేపు ఉదయానికిగాని రారు. రేపు మధ్యాహ్నం మూడు గంటలకు శాసనసభ వ్యవహార పరిశీలన సంఘం సమావేశమై సభ ఎన్నాళ్లు జరగాలి అనేది కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

ఈ సమావేశంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తాయని భావించబడుతోంది. ప్రతిపక్ష సభ్యులు ఇచ్చే రాజీనామాలు ఎప్పటి నుంచి సభకు సమర్పిస్తారు. అనేదానిపై కార్యక్రమం ఆధారపడుతుంది. ఇప్పటికే అడవులిచ్చిన సంయుక్త పరిశీలక సంఘం నుంచి వచ్చినది, శాసనసభకు సమర్పించడం, దానిపై చర్చ తప్పితే చెప్పదగిన కార్యక్రమంలేదు. ప్రతిపక్షాలు ప్రతిపాదించే విశ్వాసరాహిత్య తీర్మానాన్ని గురించి పట్టుబడితే 16, 17, 18 తేదీలలో దీనిపై చర్చ జరగవచ్చు.

ఉక్కుకర్మాగారము విషయంలో ఆంధ్ర మంత్రివర్గం, కేంద్రంలోని ఆంధ్రమంత్రులు రాజీనామా నివ్వాలని, ఈ ఉద్యమ సందర్భంలో జరిగిన కాల్పుల విచారణకు న్యాయవిచారణ సంఘాన్ని నియమించాలని ప్రతిపక్షాలు ఈ సమావేశంలో పట్టుబట్టేట్టు వున్నాయి.

శాసనమండలి 21 వ తేదీ సాయంత్రం సమావేశం కానున్నది.

ప్రతిపక్షాలుకనుక రాజీనామాచేసి, వాకౌట్ జరపాలని నిశ్చయించిన పక్షంలో సమావేశం అనుకున్నదానికంటే ముందుగానే వాయిదా పడగలదని భావించబడుతున్నది.

ప్రస్తుత అజెండా మనుసరించి ఆంధ్రప్రదేశ్ అటవీభిల్లుపై సంయుక్త పరిశీలన సంఘం నివేదికను పురపాలక వ్యవహారాలు, అటవీశాఖామంత్రి శ్రీ ఎన్. వెంకటరావు నాయుడు రేపు సభలో చర్చకు పెడతారు.

ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల (సవరణ) చట్టాలు నకళ్లను విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి సభముందు వుంచుతారు.

భూదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డులకు సంబంధించిన నిర్వాహకుల జీతాలుండి జూన్ మంచి సెప్టెంబర్‌వరకు, కార్యకర్తల జీతాలను ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు నిలిపివేసిన విషయంపై శ్రీ లెన్నేటి విశ్వనాథంపేర ఒక సాధారణ తీర్మానం కూడా కలదు.

1963 సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలకు సవరణలు చేస్తూ, ప్రభుత్వం చేసిన ఉత్తర్వుల నకళ్లను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సభముందు వుంచుతారు.

1957 ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్ టాక్స్ నిబంధనలకు చేసిన సవరణల నకళ్లను ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సభముందు వుంచుతారు.

## వెనుకబడిన రాష్ట్రాల అవసరాలు గుర్తించాలి

### ప్రణాళికలు రూపొందించే వారికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 14 : బాగా వెనుకబడివున్న రాష్ట్రాల ఆర్థికస్థితిగతుల యథార్థ స్వరూపం గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించటంలో అట్టి రాష్ట్రాలు ప్రజల పట్లగల బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించుటకు వీలుగా దేశంలో ప్రణాళికకు సంబంధించిన పెద్దలు తగిన మొత్తములను ఆ రాష్ట్రాలకు కేటాయించాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

చిరాగ్ అలీ వీధిలో నిర్మించిన రాష్ట్ర పెట్టుబడుల సంస్థ (స్టేట్ ఇన్వెస్టుమెంట్ కార్పొరేషన్)యొక్క నూతన భవనమునకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఆర్థిక ప్రణాళికలు రూపొందించే పెద్దలు, వెనుకబడిన రాష్ట్రాలు చేసే హేదంలోని హేతుబద్ధత, సమంజసత్వాలను అర్థంచేసుకోలేక పోతున్నారని విచారం వ్యక్తం చేశారు.

"మన రాష్ట్రంవంటి వ్యవసాయక రాష్ట్రాలు అనావృష్టికి గురికావటానికి అవకాశాలు వున్నవి. అలా అనావృష్టి ఏర్పడితే నష్టం అధికంగా వుండదు. ప్రజల పట్ల విధులు నెరవేర్చుటకు అనేక కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది. డబ్బు సరిగాలేక, పెరుగుదలలేని పనులు అవటంచేత, అభివృద్ధి మందకొడిగా వుంటుంది. ఈ పరిస్థితులలో, కేంద్రం ఇచ్చే సహాయం కూడా చాల స్వల్పంగా వుండేట్లయితే, అవసరం అయిన పరిహారంలో ప్రణాళికలు రూపొందించుకోటానికి వీలుండదు. ఈ విధంగా, అభివృద్ధి చెందివున్న రాష్ట్రాలు ఇంకా అభివృద్ధి చెందటం, వెనుకబడివున్న రాష్ట్రాలుముఖ్యంగా వ్యవసాయ రాష్ట్రాలు, వెనుకబడి పోవటం జరుగుతుందని ముఖ్య మంత్రి అన్నారు.

"ప్రణాళికా పెద్దలు ఈ విషయాలను గ్రహించలేకపోతున్నారని, విచారపడుతున్నాగాని ఆ విధంగా అనటానికి నాకు ఏ విధమైన జంకులేదు" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కొన్ని రాష్ట్రాలు వాటికి కావలసిన వస

(మిగతా 2 వ పేజీలో)

## గరిష్ఠ మొత్తంలో ఆహార ధాన్యాల సేకరణ ఆవశ్యకత

### రేపు బుధవారం సమావేశంలో రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నచ్చజెప్పే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 14 : వచ్చే ఏడాదిలో అనుసరించ వలసిన ఆహార విధానాన్ని గురించి చర్చించడానికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేపుబుధవారం నాడు ఇక్కడసమావేశం అవుతున్నారు.

ఆహార ధాన్యాలను గరిష్ఠమొత్తంలో సేకరించ వలసిన అవసరాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం ఈ సమావేశంలో రాష్ట్రాలకు నచ్చచెప్పగలదని భావిస్తున్నారు.

ఆహార ధాన్యాల సేకరణను గురించి పంపిణీని గురించి ముఖ్యమంత్రులు (విధానంగాచర్చిస్తారు. జాతీయ ఆహార బడ్జెట్ తయారు చేయడానికి ఈ సమావేశంలో ప్రయత్నం చేస్తారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేయవలసి వుంది.

## ఆల్బ్రిన్‌చే రెండవ దఫా ఫొటోలు

కేప్‌కెన్నెడి, నవంబరు 14: అంతరిక్షంలో జెమినీ12లో ప్రయాణం చేస్తున్న వ్యోమగాములు ఒజఆల్డ్రిన్‌నేడు తిరిగి వ్యోమనౌక నుండి బయటకు తొంగిచూస్తూటాపులేని కారులో ప్రయాణం చేస్తూఫొటోలుతీస్తున్న యాత్రికుని వలె పోటోలు తీశాడు. ఫొటోలు తీస్తున్న సమయంలో అతడి దేహం శరీరం వ్యోమనౌకనుండి బయటకు వచ్చింది.

జ్యోతి శాస్త్రజ్ఞులకు ఇటీవల ఆసక్తి కల్గించిన కొత్త నక్షత్రాలను నేడు ఆల్డ్రిన్ ఫొటోలు తీశాడట.

నేడు ఆల్డ్రిన్ తీసిన ఫొటోలు విశ్వం తరంలో నక్షత్రాల ఏర్పాటుకు సంబంధించిన కొన్ని రహస్యాలు చేధించటానికి వినియోగపడవచ్చునట.

## ధర్మతేజ బంధువుల ఆస్తులపై దర్యాప్తు

### రాజ్యసభలో శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 14: జయంతి పిప్పింగ్ కంపెనీ మాజీ చెయిర్మన్ డాక్టర్ ధర్మతేజ బంధువులు, హైదరాబాద్‌లో ఇండ్లు తదితర ఆస్తులను ఏరకంగా సంపాదించిందీ ఆదాయపు పన్ను అధికారులు దర్యాప్తు చేస్తున్నారని నేడు రాజ్యసభలో తెలియచేయబడింది.

ఈ ఆస్తులు, బినామి వ్యవహారంలో సంపాదించిన అక్రమ ఆస్తులు కావా ? అని శ్రీ భూపేష్ గుప్తా అడిగారు. అవి అక్రమ ఆస్తులయితే ప్రభుత్వం డాక్టర్ తేజ తోబుట్టువు కుమారుడు శ్రీ జి. నారాయణ రెండున్నర లక్షలతో కొన్న ఇంటిని ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోదు? అని కూడా శ్రీ గుప్తా ప్రశ్నించారు.

ఆదాయపుపన్ను అధికారులనుండి ఆ ఇంటి గురించిన సమాచారం అందిందనీ, తనకు తన మేనమామ (డాక్టర్ తేజ) ఒక లక్ష ఇచ్చినట్టు, మరొక స్నేహితుడు ఇంకో రు. 95 వేలు ఇచ్చినట్టు శ్రీ జి.నారాయణ యే ఒప్పుకొన్నాడని రవాణా, నౌకా విషయాల మంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి తెలియచేశారు.ఆదాయపు పన్నుఅధికారులు ఈ విషయంగట్టిగా పరిశీలిస్తున్నారు.

## ఉదయపూర్‌లో పోలీస్ కాల్పులు: ఒకని మృతి

జైపూర్, నవంబరు 14 : నేటి మధ్యాహ్నం ఉదయపూర్‌లో రెండువర్గాల మధ్య జరిగిన సంఘర్షణలో ఒక వ్యక్తి కత్తితోపొడవబడినదనే అనంతరం, పరిస్థితి అదుపులో పెట్టేందుకు పోలీసులు కాల్పులు జరపగా ఒకరుమరణించారు.ఒకరికిగాయాలుతగిలాయి.

రెండువర్గాలకు చెందిన ఇద్దరు మధ్యల మధ్య చాలకాలం నుంచి వున్న వివాదంమీద నిన్న సాయంత్రం గొడవ బయలుదేరింది. ఈ ఇద్దరిని బలపరచే గుంపుల మధ్య రాళ్ళు ఇటికలతో పెద్ద సంఘర్షణ జరిగింది. పోలీసులు కలుగచేసుకుని గుంపును చెదరగొట్టేందుకు బాష్పవాయువు ప్రయోగించారు.కొందరు దుండగులు దహనకాండకు పూనుకొని దాడులు

(మిగతా 2 వ పేజీలో)

## విజయవాడ డివిజన్‌లో మామూలుగా రైళ్లరాకపోకలు

విజయవాడ, నవంబర్ 14—దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో రైళ్ళ రాకపోకలు యథావిధిగా మళ్ళీ ప్రారంభమైనట్లు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి.ఆర్. చోప్రా నేడు పేర్కొన్నారు.

మద్రాసు—వాల్తేరు, మద్రాసు—ఢిల్లీ లైనులో మాత్రం రైళ్ళ రాకపోకలు పాక్షికంగా ప్రారంభమయ్యాయి.

మద్రాసు—హావురా జనతా, పర్కార్ ఎక్స్‌ప్రెసు రైళ్ళు రద్దు చేయబడినవి.

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అల్లరులలో రైల్వే ఆస్తి బాగా నష్టమైంది. అనేక క్యాబిన్‌లు ఏగ్నెలింగ్ పరికరాలు రైల్వే స్టేషన్‌లు ధ్వంసమయ్యాయి.

వేటినుండి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, అపరా ఎక్స్‌ప్రెస్ మహామాలా రూట్లలోనే ప్రయాణం చేస్తాయి. ఇంతవరకు అవి అరకోణం, రేణిగుంట, గూడూర్‌లమీదుగా ప్రయాణం చేశాయి.

45, పూరీ—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు వేటినుండి, 48 పూరీ—హైదరాబాద్ ప్యాసింజరు రైలురేపటి నుండి ప్రయాణం ప్రారంభించ గలవని దక్షిణరైల్వే జారీ చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

46, 47 హైదరాబాద్ పూరీ ఎక్స్‌ప్రెస్ ప్యాసింజరు రైళ్ళు శనివారం నుండే రాక పోకలు ప్రారంభించాయి.

## కోసిగిన్ బ్రిటన్ పర్యటన

లండన్, నవంబరు 14 : వియత్నామ్ సమస్యపైన, అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధంపైనా, తదితర అంతర్జాతీయ సమస్యలపైనా బ్రిటిష్ నాయకులతో చర్చించటానికై సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీకోసిగిన్ ఫిబ్రవరి 6వ తేదీన బ్రిటన్ సందర్శించగలరని నేడు ప్రకటించారు.

## నాగభూమి సమస్యపై ఢిల్లీ ప్రతిపాదనలు

### అజాత నాగులు ఫిజో సలహా కోరినట్లు వార

కోహిమా, నవంబర్ 14 : నాగభూమి విషయమై ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన చర్చలో ఎచ్చిన కొన్ని ప్రతిపాదనలపై అజాత నాయకులు లండన్‌లో ప్రవాస నాగ నాయకులు ఫిజో సలహాను కోరినట్లు తెలియవచ్చింది.

కోహిమా సమీపంలోని అజాత నాగ నాయకుడు శీతిరలంలని ఫిజోకు అత్యవసర మైన వర్తమానం పెట్టినట్లు అజాత నాగలకు సన్నిహితులైనవారు పేర్కొంటారు.

హోమియోపతి ఇంజక్షన్లు

హోమియోపతి డాక్టర్లు మరియు రిజిస్టర్డ్ హోమియోపతిక్ ప్రాక్టిషనర్లకు ఇంగ్లీషులో మాత్రమే ప్రచురింపబడే Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab) వారి ఇంజక్షన్లు అమ్మబడును.

కావలయును

హైదరాబాద్ క్లబ్‌కు శిక్షణ పొందిన కోచ్‌ను కావలయును. వయస్సు 45సం.లకు లోపు. పూర్తి వివరాలు సెక్రటరి, సికింద్రాబాద్ క్లబ్, సికింద్రాబాద్‌వారికి30—11—66వ తేదీలోగా వ్రాయవలయును.

పి. ఇంటర్నేషనల్ స్టీరాలిత్రింగ్ మిల్స్ లిమిటెడ్.

"ఇంటర్ నేషనల్ బ్యాంక్"

అర్మేనియన్ స్ట్రీట్, మద్రాసు—1.

మద్రాసుకు విచ్చేసినందున మా కొత్త మిల్సునుండి పాలిస్టర్స్ 47, 50, 53 X 16 mm నిర్ణీత పొడవులలో వెంటనే డెలివరీ చేయుటకు ఆర్డర్లు అంగీకరించబడును. వెంటనే వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

పి బి నెం. 165 చిరాగ్ అలీ లేన్,

హైదరాబాద్—1.

ఆంధ్రప్రదేశ్ యందలి చిన్న, మధ్యరకం మరియు భారీ పరిశ్రమలకు — పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలకు మరియు సహకార సంఘాలకు రు. 20,00,000 వరకు, ఇతరులకు రు. 10,00,000 వరకు మంజూరులకు 8½% వడ్డీ చొప్పున టర్మ్ లోన్లు యిచ్చుట కున్ను, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ వాటాల విషయంలో హామీ ఉండుట కున్ను, పెట్టుబడి సామగ్రులు కొనుటకు భారతదేశంలో వాయిదాలమీద చెల్లించవలసిన మొత్తాలకు పూచి పడుటకున్ను సంసిద్ధంగాయున్నారు.

ప్రభుత్వ గ్యారంటీతో, వివిధరకాల పరిమాణములకు 6½% నుండి 7½% వంతున వడ్డీతో ఫిక్సెడ్ డిపాజిట్లు అంగీకరింపబడును.

ఫ్యాక్టరీల నిర్మాణమునకు, మిషినుల కొనుగోలునకు అడ్వాన్సులు యివ్వబడును.

పూర్తి వివరములకు వ్రాయండి లేక మా కార్యాలయానికి విచ్చేయండి.

ఒ. స్వామినాథ రెడ్డి,
మేనేజింగ్ డైరెక్టర్.

కంభం గ్రామ పంచాయితీ - టెండరు నోటీసు

కర్నూలు జిల్లా కంభం పంచాయితీకి చెందిన ఈ దిగువ కమిటిచిన పనులు చేయుటకు గాను టెండర్లు పిలువబడిన టెండర్లు పరిశీలించి తీర్మానించి ఆమోదించి తీర్మానించి కార్యనిర్వాహకాధికారిచే 22—11—66వ తేది సంగతివారము సాయంత్రము 4 గంటల వరకు స్వీకరింపబడును. టెండరుదారులు ముందుగా పరిశీలించి ఎదురుగా కమిటిచిన డిపాజిటును ఆఫీసులో చెల్లించి రసీదులో పనికి జత పరచి టెండరు దాఖలు చేసుకొనవలెను. పరిశీలించిన టెండర్లు, హెచ్చైన టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షములో అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు పరిశీలింపబడును. డిపాజిట్ చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. టెండర్లు భాగుపరచుటలో పంచాయితీ వారు సర్వ హక్కులు కలిగి యుందురు. మిగత వివరములు టెండరు షరతులు వగైరా తెలుసుకోదలచువారు ఆఫీసు సమయము వేళలందు తెలుసుకొనవచ్చును.

| క్ర. సం. | పని వివరము | ఎస్టిమేటు మొత్తం | చెల్లించవలసిన డిపాజిట్. |
|---|---|---|---|
| | | రు. | రు. |
| 1. | అంబేడ్కర్ పెద్ద నుండి కాలర్ గేటు వొడ్డి వరకు మెటల్ రోడ్డు వేయుట. | 5000 | 250 |
| 2. | [illegible] | 5000 | 250 |
| 3. | పెద్ద మశీదు వీధి నుండి పయ్యల్ లక్ష్మి ఇంటి వరకు సిమెంటు రోడ్డు వేయుట. | 5000 | 250 |
| 4. | శ్రీ అబ్దుల్ భాషరు యింటి నుండి శ్రీ అల్లిసాహెబ్ ఇంటి వరకు సిమెంటు రోడ్డు వేయుట. | 5000 | 250 |
| 5. | [illegible] | 650 | 35 |
| 6. | పబ్లిక్ పాయిల్స్ నీళ్ళుంచికి డ్రుమ్ములు సప్లయి చేయుట | | 25 |
| 7. | పబ్లిక్ పాయిల్స్ నీళ్ళుంచికి చెట్లు సప్లయి చేయుట. | | 10 |

కంభం సంతయితి,
తే. 11—11—66.

(సం.) డి. పుల్లారెడ్డి,
కార్య నిర్వాహక అధికారి.

సైంటిఫిక్ ప్యాకింగ్ టెక్నిక్‌నందు ఉచిత శిక్షణ కోర్సు

మైసూరులో ఆల్ ఇండియా హాండి క్రాఫ్ట్స్‌బోర్డు యొక్క ప్యాకింగ్ టెక్నిక్ సెంటరువద్ద సైంటిఫిక్ ప్యాకింగ్ టెక్నిక్‌లో శిక్షణ పొందుటకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వముచే నడుపబడు పరిశ్రమలలోనూ, ప్రైవేటు మరియు పబ్లిక్ సెక్టార్లకు, కో—ఆపరేటివ్ సొసైటీలకు, ఎంపోరియం మరియు యితర పరిశ్రమలకు చెందిన చేతివని పరిశ్రమలలో పనిచేయు అభ్యర్థుల వద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ కాలం ఆరు నెలలు. తేది 16—1—67 నుండి ప్రారంభం కావచ్చును.

అర్హతలు : అభ్యర్థులు 8వ తరగతి ప్యాసై యుండవలెను. మరియు పై తెలిపిన పరిశ్రమలు లేక సంస్థలలో చేటిలోనైనా పని చేయు చుండవలెను.

అనుభవము : వ్యాపార సంస్థలలో, ముఖ్యముగా చేతివని పరిశ్రమలలో, కనీసం ఒక సంవత్సరము అనుభవం ఉండవలెను.

స్టయిఫండు : శిక్షణ కాలమందు గ్రామ ప్రాంతముల నుండి వచ్చిన అభ్యర్థులకు నెలకు రు. 80/— స్థానిక అభ్యర్థులకు నెలకు రు. 40/— స్టయిఫండు యివ్వబడును.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు కోర్సు పూర్తి కాకముందు ఏదైనా కారణాల వల్ల విరమించుకొను సందర్భములో తాము స్టయిఫండు క్రింద తీసుకొనిన మొత్తమును తిరిగి యిచ్చునట్లు ఒక షూరిటీతో ఒక బాండు వ్రాసి యివ్వవలెను.

సర్టిఫికెట్లు : శిక్షణ పొందు వారికి, కోర్సు పూర్తి అయిన తర్వాత ఆల్ యిండియా హాండ్‌క్రాఫ్ట్స్ బోర్డు, న్యూఢిల్లీ వారిచే సర్టిఫికెట్లు యివ్వబడును.

క్రింద తెలిపిన వివరములతో దరఖాస్తులను ఆఫీసర్ — యిన్—చార్జి, ప్రైవేట్ సెంటర్ ఫార్ ప్యాకింగ్ టెక్నిక్, ఆల్ యిండియా హాండ్‌క్రాఫ్ట్స్ బోర్డు, కాళిదాసు రోడ్, వి. వి. మొహల్లా, మైసూరు—2 వారికి 30—11—66 తేదీలోగా చేరునట్లు పంపవలెను. దరఖాస్తులు ఇంగ్లీషులో వ్రాసి పంపితి.

1. అభ్యర్థి పేరు, తండ్రి/గార్డియన్ పేరు, వారివూర్తి అడ్రసు
2. పనిచేయు పరిశ్రమ/సంస్థ పేరు, పూర్తి అడ్రసు.
3. పుట్టిన తేది, మాతృభాష మరియు తెలిసిన యితర భాషలు.
4. విద్య మరియు యితర అర్హతలు.
5. అనుభవము మరియు యితర వివరములు ఏవైనా.

DA—23 191/66.

కావలెను

St. Mary's High School, Sirangipalem. పలమా ఫిరంగిపురం, పత్రేసపల్లి తాలూకా గుంటూరుజిల్లా.

(1) బి. ఇడి—లెక్కలు లేక సోషల్ స్టడీస్ బి. యిడి. లసిస్టెంట్. (2) పి. ఇ. టి. (హయ్యర్) దరఖాస్తుదారులు తమదరఖాస్తులను 20—11—66తేదీనాటికి మాకు చేరునట్లు పంపవలెను. దరఖాస్తు నకలు ఒకటి జిల్లా విద్యాశాఖాధికారికి పంపవలయును.

టి. చిన్నపరెడ్డి, కరస్పాండెంట్.

మద్రాసు ప్రభుత్వము

గవర్నమెంటు గంధపు చెక్క అమ్మకము

మద్రాసు అటవీ శాఖకు చెందిన గంధపు చెక్కలు తిరువత్తూరు (ఉత్తర ఆర్కాడు జిల్లా) వద్ద (సుమారు 430 టన్నులు) 7—12—66 తేది బుధవారము మరియు సత్యమంగలం (కోయంబత్తూరుజిల్లా) వద్ద (సుమారు 120 టన్నులు) 9—12—66 తేదీ శుక్రవారం వేలంలో అమ్మబడును.

వివరములకు జిల్లా అటవీ శాఖాధికారి, నెల్లూరు పశ్చిమ డివిజన్, తిరువత్తూరు, ఉత్తర ఆర్కాడుజిల్లా వారికి మరియు జిల్లా అటవీశాఖాధికారి, కోయంబత్తూరు ఉత్తర డివిజన్, ఈరోడ్ వారికి దరఖాస్తు చేయాలి.

కె. ఆండియప్పన్,
సేలం—7,
3—11—66 | కన్సర్వేటర్ ఆఫ్ ఫారస్ట్స్, సేలం సర్కిల్.

ఆంధ్రా యూనివర్శిటీ

నోటిఫికేషన్

ఆంధ్రా యూనివర్శిటీ, రిజిస్ట్రార్ వారి ఆఫీసులో సైక్లోగ్రాఫర్ ఉద్యోగమునకు జీతం స్కేలు రు. 125—5—150—8—180—10—300 మరియు సైక్లో అలవెన్సు నెలకు రు. 25/— మరియు యూనివర్శిటీ రేట్ల ప్రకారము ఇతర అలవెన్సులతో నియమింపబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

నిర్ణీత అర్హతలు: అభ్యర్థి పట్టభద్రుడుగా నుండి షార్ట్ హ్యాండ్ టైపింగ్, షార్ట్‌హాండ్ హయ్యర్ గ్రేడు పరీక్షలలో ఉత్తీర్ణుడై యుండవలెను.

1—12—1966 తేదీనాటికి అభ్యర్థుల వయస్సు 30సం.లకు లోపుగా నుండవలయును.

దరఖాస్తులను రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు అను చిరునామాకు 1.12.66 తేదీలోగా చేరునట్లు పంపవలయును. మరియు అవసరమైనచో వీరు స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూకు హాజరు కావలయును.

యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు,
8—11—1966 | పి.వి.వి శేషగిరి, రిజిస్ట్రార్.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు

నెం. SER/MYD/39,40 మరియు 41/66 తేది 7—11—66

(I) వాల్తేరువద్ద డీజిల్ లోకోషెడ్ చుట్టూ మరియు క్రొత్త మార్షలింగ్ యార్డులో డిస్పాచ్ యార్డులో ఉత్తరమున వాటర్ బవుండ్ మకాడంరోడ్ నిర్మించుట కు (II) కరసారోడ్ డైవర్షన్‌వద్ద వాటర్ బవుండ్ నుకాడంరోడ్ (మోటలింగ్‌మాత్రం) నిర్మించుటకు (III) వాల్తేరువద్ద క్రొత్త మార్షలింగ్ యార్డులో కరసా సమీపమున ఎన్. ఎ. డి. రోడ్‌పైన వాటర్ బవుండు మెకాడం రోడ్డు నిర్మించుటకు విడివిడిగా సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో 30—11—66 తేదీ సా. 3 గంటల వరకు కోరబడుచున్నవి. పై తెలిపిన I, II మరియు III అయిటెములకు ధరావత్తు సొమ్ము వరుసగా రు. 3219/—, రు. 1613/— రు. 699/—.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు క్రింద పేర్కొన్న ఒకటికి రు. 5/—వంతున చీఫ్ క్యాషియర్, ఎన్. ఇ. రైల్వే, కలకత్తా—43/ డివిజనల్ పే మాస్టర్, ఎన్. ఇ. రైల్వే, వాల్తేరు లేక యీ రైల్వేకుచెందిన పే స్టేషనుమాస్టరుకుగాని చెల్లించి, పొందిన రసీదును క్రింద తెలిపిన వారి ఆఫీసులో హాజరుపరచి, పూర్తి వివరములుగల టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. ఇతర ప్రదేశములలోని ఫారములు డివిజనల్ పే మాస్టరు, ఎన్. ఇ. రైల్వే వాల్తేరు వారికి మనియార్డరువంపి, మనియార్డరురసీదును జతపరుస్తూ, దరఖాస్తు చేయవలెను.

వాల్తేరు
5—11—66 | ఇంజినీర్—ఇన్—చీఫ్ సౌత్ ఈస్టర్న్ రైల్వే, వాల్తేరు.

అణ్వస్త్రాలు నిర్మిస్తున్నట్లుగా పాకిస్తాన్ ఎత్తు

భారత్‌పై దుష్ప్రచారం మంచిసాధనమని లోక్ సభలో మంత్రి వివరణ

ఆయుధాలను చైనా సరఫరా చేస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 14 :

భారత్ అణ్వస్త్రాలు నిర్మిస్తున్నట్లుగా పాకిస్తాన్ దుష్ప్రచారం చేయడంవల్ల, అది అణ్వాయుధాలు సమకూర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు మంచిసాధనంగా వున్నదని నేడు లోక్ సభలో విదేశవ్యవహారాల సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు

శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నకు సమాధానమిస్తూ పాకిస్తాన్, చైనాలో ఏవో కొన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నదని ఎవరం చెప్పగలము గాని, అణ్వస్త్రాల నిర్మాణం విషయంలో అది ఏమి చేస్తున్నదీ ఇతమిద్ధంగా చెప్పడం కష్టమని మంత్రి తెలిపారు.

అణ్వస్త్రాలు సంపాదించుకోడానికి లేదా వాటి నిర్మాణంలో సహకారం పొందడానికి పాకిస్తాన్, చైనా నుండి ఎంత వరకు హామీలు పొంద గలిగినదీ కూడా తెలియదన్నారు.

కాని ఇతర దేశాల వారు మాత్రం, పాకిస్తాన్‌లో అణ్వస్త్ర నిర్మాణానికి తాము సహకరించబోమని భారతకు గట్టి హామీ ఇచ్చినట్లు శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

శ్రీ ఆర్. బారువా అడిగిన ప్రశ్నకుమంత్రి సమాధానమిస్తూ, తాష్కెంట్ ఒప్పందం జరిగిన తర్వాత కూడా, భారత్ అణ్వస్త్రాలు తయారు చేస్తున్నట్లుగా పాకిస్తాన్ దుష్ప్రచారం చేయడం విచారకరమన్నారు.

విదేశాలలో ఉన్న భారత ప్రతినిధి వర్గాలు పాక్ దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా త్రిప్పికొడుతున్నవని అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు మాత్రమే వినియోగించడం భారత ప్రభుత్వ విధానమని మన ప్రతినిధి వర్గాలు ఖండితంగా చెబుతున్నవని ఆయన పేర్కొన్నారు.

చైనానుండి పాకిస్తాన్‌కు మిసాయిల్ నిర్వాహక కక్షలు, ఇతర ఆయుధాలు ఇటీవల కొన్ని మాసాలుగా సరఫరా అయినట్లు సమాచారం చేరిందని లోక్‌సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. డాక్టర్ ఎల్. ఎమ్. సింఘ్వి ప్రశ్నకు విదేశ వ్యవహారాలశాఖమంత్రి లిఖిత పూర్వక సమాధానమిస్తూ, పాకిస్తాన్, చైనానుండి నిరంతరాయంగా ఆయుధాలు సంపాదించుకుంటున్నదని, చైనా— పాకిస్తాన్‌ల మైత్రిని గురించి కూడా చర్యలు తీసుకుంటున్నామని, ఆ రెండుదేశాల స్నేహ సంబంధాలు ఉత్కృష్టమైన ప్రమాదంవల్ల ప్రభుత్వం నిత్య జాగరూకతతో వున్నదని, అంతేగాక ఎప్పటికప్పుడు తగు చర్యలు గైకొంటున్నదని తెలియజేశారు.

—:o:—

రైలు ప్రమాదాలు

(1 వ పేజీ తరువాయి)

సస్పెండ్ చేయాలని నేడు లోక్ సభలో ప్రతిపక్ష సభ్యులు కోరారు. సిగరెట్ వద్ద యిటీలో జరిగిన రైలు ప్రమాదానికి సంబంధించిన పొదాన తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రతిపక్షాల వారు పై విధంగా చెప్పారు. ఈ రైలు ప్రమాదంలో 14 మంది సైనిక సిబ్బంది చనిపోయారు.

రైల్వే మంత్రి సదవని శ్రీ పాటిల్ చేట్టి వాటి నుంచి ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే వున్నదని వారు అన్నారు.

మంత్రి ప్రతిపక్షాల వారును సభాపతి పేర్కొన్నారు. ఒక ప్రష్టమైన ప్రమాదానికి సంబంధించిన విషయానికి ప్రతిపక్షాలు చెప్పేదానికి సంబంధం లేదని సభాపతి చెప్పారు. సమాధానాన్ని తెలిసికొనడానికే సభ్యుల వాదం పరిమితమై వుండాలనీ, పొదాన చర్చలో మాత్రమే శ్రీ టీ సమస్యలను యిప్పుడు ఎత్తరాదని సభాపతి తెలిపారు.

ఈ పొదాన తీర్మానంపై చర్చ జరగడానికి ముందు, యిదే విషయంపై శ్రీ పురుషోత్తమాయే ప్రతిపాదించదలచిన వాయిదా తీర్మానానికి సభ అనుమతించలేదు. వాయిదా తీర్మానం ఆమోదించడానికి 50 మంది సభ్యులు అంగీకరించవలసి ఉండగా, 25 మంది మాత్రమే సమర్థించారు.

వాయిదా తీర్మానంపైన, పొదాన తీర్మానంపైన జరిగిన చర్చలో సభ్యులు చాలా ఉద్రేకంగా మాట్లాడారు. అందువల్ల ముగ్గురు సభ్యులను—ఇద్దరు ప్రతిపక్షం వారిని, ఒక కాంగ్రెసు సభ్యుని—సభ నుంచి వెళ్లిపోవలసి రావడం సభాపతి ఆదేశం చారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శివాజ్‌రావ్ గైక్వాడ్ (బందేపిందెంట్) జోక్యం చేసికొని మాట్లాడబోయారు. ఆ సమయంలో శ్రీ గుప్తాను కూర్చో వలసిందని శ్రీ శివోహారాయన్ గట్టిగా కేక పెట్టారు.

శ్రీ శివోహారాయన్ ప్రవర్తనకు సభాపతి తీవ్రమైన అభ్యంతరం చెప్పారు. 'క్రమశిక్షణా రాహిత్య ప్రవర్తనకు సభ నుంచి వెళ్లిపోవలసిందిగా శ్రీ బాలాయన్‌ను సభాపతి ఆదేశించారు.

అంతకు ముందు తమ ఆదేశాన్ని అదేపనిగా ధిక్కరించినందుకు శ్రీ మణిరాం బాగ్రీని సభ నుంచి వెళ్లి పోవలసిందని సభాపతి ఆదేశించారు. శ్రీ బాగ్రీని తమ స్థానంలో కూర్చోవలసిందని సభాపతి కోరారు. చర్చ ఆఖరు అయ్యే సమయంలో శ్రీ ప్రియగుప్తాను సభ నుంచి వెళ్లిపోవాలని సభాపతి ఆదేశించారు. ఆయన కూడా సభాపతి ఆదేశాలను పదేపదే ఉల్లంఘించారు.

కూలీలు (గాంగ్‌మన్( రైల్వే లైన్లు గస్తీ కాసే విధానం నిలిపివేశారా ? అని శ్రీ హేమబారువా ప్రశ్నించారు. ఇటీలి మహాలో 13 ప్రమాదాలు జరిగినవని ఆయన చెబుతూ ఈ ప్రమాదాలలో "విదేశీ హస్తం ఉన్నట్టు ప్రభుత్వం అనుమానిస్తున్నదా ?"అని ప్రశ్నించారు.

డాక్టర్ సింగ్ సమాధానమిస్తూ, రైల్వే లైనులు కూలీలు వర్షాకాలంలో గస్తీ కాస్తారని ఈ ప్రాంతంలో వర్షాకాలం ఆగి పోగానే గత నెల 15లో ఈ గస్తీ ఆపివేయబడిందని అన్నారు. 1961—62లో2131 రైలు ప్రమాదాలుజరుగగా, 1965—66లో 1234 జరిగినవని, 1965—66లో చెప్పిన ప్రమాదాలు జరిగినవనిలన్నారు.

రైల్వే లైనుల గస్తీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి, లాంటి పోలీసు దళానికి అని శ్రీ ప్రియరాం గుప్తా అన్నారు. వర్షాకాలంలో గస్తీతోపాటు, విధ్వంస చర్యలవల్ల అప్రమత్తంగా ఉండేందుకు గస్తీవిధానం కూడాకలదని, పాదుకు పేరుతో ఇది కూడా అవసరాలని అన్నారు.

డాక్టర్ సింగ్ సమాధానమిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, రైల్వే మంత్రిత్వ శాఖకు ఒప్పందం కుదిరిన తర్వాతనే అక్టోబర్ 15 నుంచి గస్తీ ఆపివేసినట్లు తెలిపారు.

రాజ్యసభలో కూడా సిలిగురి ప్రమాదంపై ఉపమంత్రి శ్రీ శ్యామనాథ్ ప్రకటన చేసిన తర్వాత రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష సభ్యుల కోరారు.

కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ సూర్యనారాయణ్, శ్రీ ముల్కా గోవిందరెడ్డి (పి. ఎస్. పి( శ్రీ లాజానాథాయుబ (ఎస్. ఎస్. పి) శ్రీ లోకనాథ్‌మిశ్రా (స్వతంత్ర ) మాట్లాడుతూ శ్రీ పాటిల్ రైల్వే మంత్రి అయిన తర్వాత తరచుగా జరుగుతున్న ప్రమాదాలను గురించి ప్రస్తావించి, శ్రీ పాటిల్ రాజీనామా చేయగోరనచో, ఆయన సభ ముందుకు వచ్చి ఈ ప్రమాదాలపై సమగ్రమైన ప్రకటన చేయాలని కోరారు.

సభాధ్యక్షుడు డాక్టర్ జకీర్‌హుస్సేన్ మాట్లాడుతూ సభ్యుల కోర్కె దృష్టాట్ శీ, గత 12 నెలల్లో రైల్వే ప్రమాదాలపై ప్రభుత్వం సమగ్రమైన ప్రకటన చేస్తే చాలా ప్రయోజనకరమని సూచించారు.

ఈ మంత్రి శ్యామ్‌నాథు మాట్లాడుతూ, ఈ ప్రమాదాలు కొన్ని విధాలా చర్చకు సంబంధించినవని, అంటే కొన్ని పరిపాలనా సంబంధమైన లోపాలు కల సంఘటనలు కూడా కలవని అన్నారు. ఆయన సమగ్రమైన ప్రకటన చేయడానికి అంగీకరించారు.

ఎక్కసభ నుంచి ముగ్గురు సభ్యుల బహిష్కరణ

న్యూఢిల్లీ, నవంబరు 14 : ఇద్దరు ప్రతిపక్ష సభ్యులతో సహా ఒక కాంగ్రెసు సభ్యుడు కూడా నేడు లోక్ సభ నుంచి— పేరుపెట్టి పేర్కొని— బయటకు వెళ్లమని సభాపతి ఆదేశించారు.

శ్రీ షియోనారాయన్ (కాంగ్రెసు)ను సభాపతి క్రమశిక్షణా రహితంగా ప్రవర్తించి నందుకుగాను పేర్కొని సభ నుంచి పోవల్సిందిగా కోరారు.

శ్రీ మణిరామ్ బాగ్రీ (ఎస్. ఎస్. పి), శ్రీ ప్రియగుప్తా (పి. ఎస్. పి.)లను కూడా వెళ్లిరమ్మని సభాపతి సభ నుంచి వెళ్లమని ఆదేశించారు.

ప్రశ్నోత్తరాల సమయానంతరం వారిని లేచి తమ స్థానాలలో కూర్చోవల్సిందిగా ఎచ్చరించి సభాపతి ఆదేశించినా వారు లక్ష్య పెట్టలేదు.

ఈ సంఘటన, సిలిగురి రైలు ప్రమాదంపై సావధాన తీర్మానంపై చర్చ జరుగుతున్న సందర్భంలో సంభవించింది. ఈ ప్రమాదంలో 14 మంది సైనిక సిబ్బంది మరణించారు.

నిర్లక్ష్యంగా మారిన శృంగార యాత్ర

లోనీ, నవంబరు 14 : నిన్న దక్షిణ జిల్లాలోనున్న మూడు బస్సులలోనూ ఎక్కువ మంది ప్రయాణీకులు ఎలక్ట్రిక్ వైరు తగిలి మరణించారు. కొల్లా [illegible] యాత్రలు [illegible] 11 గురు వరుల జంటలు [illegible] కోల్పోయారు.

24 గంటలు బాగా వెలిసిన తరువాత విమానంలోని శిబ్బందితోపాటు ప్రయాణం చేస్తున్న మొత్తం 50 మంది చనిపోయినట్లు ధ్రువీకరించారు.

ఇంతవరకు 21 మృతదేహాలను కనుగొన్నారు.

ఈనెలంతరం జపానులో జరిగిన పెద్ద విమాన ప్రమాదాల్లో ఇది నాల్గవది.

డేవిస్ కప్

పశ్చిమ జర్మనీపై భారత్ గెలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 14

జైదీప్ ముఖర్జీ, విలియం బంగర్టను 6_4, 8_6, 8_6, 6_3 స్కోరుతో ఓడించడంతో డేవిస్‌కప్ ఇంటర్ మండలం సెమిఫైనల్స్‌లో పశ్చిమ జర్మనీపై భారత్ 3_1 ఆధిక్యత పొందినది.

టోకో భారత్ ఇంటర్‌మండలం ఫైనల్స్‌కు చేరనట్టే.

గోఖ్‌పూర్‌లో విద్యార్థుల శ్రమదానం

10 రోజులపాటు హైస్కూళ్ళు కాలేజీలు మూసివేత

గోరక్‌పూర్, నవంబరు 14 : బాపుల త్రవ్వకంలో రైతులకు విద్యార్థులు తోడ్పడడానికి వీలుగా నవంబర్ 15 నుంచి 25 వరకు గోరక్‌పూర్ డివిజన్ ప్రాంతంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, గోరక్‌పూర్ విశ్వవిద్యాలయం మూసివేస్తున్నారు.

గోరక్‌పూర్ డివిజన్ కమిషనర్ శ్రీ ఎల్. కె. వాగర్ విద్యార్థులకు ఒక విజ్ఞప్తిచేస్తూ, విద్యార్థులు గ్రామాలకు వెళ్లి బావుల త్రవ్వకం చేయాలనీ, భావుల ఉన్నతిలో పాలుపంచుకోవడానికి లుప్తాల నిర్మాణాత్మక కార్యక్రమాలలో దేశంలోని ఇతర విద్యార్థులకు ఆదర్శం కావాలని కోరారు.

నేడు రైతులు జీవన్మరణ సమస్య నేడు లోగొంటున్నారని, తీవ్ర ఆహార సంక్షోభం పరిష్కారంలో విద్యార్థులు సముచితంగా తోడ్పడాలని అన్నారు.

గోరక్‌పూర్ డివిజన్‌లో నాలుగు లక్షల బావుల త్రవ్వకానికి ప్రభుత్వం 60 లక్షల రూపాయల పన్నిడి మంజూరు చేసిందని కమిషనర్ చెప్పారు.

వేనుకబడిన రాష్ట్రాల అవసరాల గుర్తింపు: ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

రులను తగినంతగా ఏర్పాటు చేసుకోవటంలో ఎందుకు విషయం అవుతున్నదీ ప్రణాళిక సంఘంవారు గుర్తించగలరనే ఆశాభావాన్ని వ్యక్తంచేసి ఇంకా నాల్గవ ప్రణాళికలో తుది రూపం ఇవ్వని ఈ స్థితిలో, కేంద్రం ఇచ్చే సహాయం నిర్ణయించటంలో, అందరినీ ఒకే విధంగా చూడక, పరిస్థితులను గుర్తించి వెనుకబడిన రాష్ట్రాలు మాటిమాటికి తమ వాదాలను వినిపించు చేయవలసిన అవసరం లేకుండా ప్రణాళిక సంఘంవారు చేయగలరన్న ఆశాభావం కూడ ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

ఇట్టి పరిస్థితులలోనే ఆర్థిక పెట్టుబడి సంస్థల ప్రయోజనం వుంటుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగావెనుకబడినదని అందరికీ తెలుసిన విషయం కాబట్టి రాష్ట్రం పారిశ్రామికంగాను ఇతర విధంగాను అభివృద్ధి చెందుటకు స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషను పాత పద్ధతి అంటే పెట్టుకొని వుండక ఉదారంగా సహాయం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రభుత్వం ఎదుర్కొనే అనేక ఇబ్బందులను పెట్టుబడి సంస్థలు గుర్తించాలని అన్నారు.

ఇతర రాష్ట్రాలతో పెట్టుబడి సంస్థలతో పోలిస్తే, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అభివృద్ధి సంతృప్తి జనకంగా లేదు అని ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు.

మనం ఇంకా కృషి చేయవలసివున్నదనీ, ముందు పంచవర్షాలలో కూడ, మన, స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అభివృద్ధి స్థాయిని నిలబెట్టు కోగలదని నా విశ్వాసం అని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

—:o:—

ఒంగోలు, నవంబరు 14: ఒంగోలు పట్టణంలో 144 సెక్షన్‌ను యీనెల 20 వ తేదీవరకు పొడిగించారు. మొదట యీ ఉత్తర్వు 9 వ తేదీవరకు అమలులో ఉంది. దీనిని 10 వ తేదీనుంచి 20 వరకు పొడిగించారు.

కాంగ్రెసును గద్దెదింపేందుకు ప్రతిపక్షాల సమైక్యత కృషి

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ రంగా ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 14 : "దేశప్రజలు కాంగ్రెసు పరిపాలనను యిక సహించలేకున్నారని నమ్మతున్నాను. అందువల్ల దేశంలోని ప్రతిపక్షాలు అన్ని సమైక్యంగా కృషి చేసి కాంగ్రెసును గద్దెనుండి తింపాలి. నిర్ణయించుకున్నాయి అని యీరోజు యిక్కడ జరిగిన కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ ప్రథమ మహాసభలు (ప్రారంభిస్తూ, అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ అచార్య రంగా ప్రకటించారు.

"ఇటీవలే కాంగ్రెసు ఎంపికలకు వ్యతిరేకంగా కృషి కార్యక్రమాలు ప్రారంభించినట్లుగా, ప్రజలు కమ్యూనిస్టుపార్టీ నిజస్వరూపాన్ని, ఆ పార్టీవల్ల దేశానికి కలిగే ప్రమాదాన్ని గుర్తించలేదు కాబట్టి అప్పుడు జరిగిన ఎన్నికలలో ఏమి వాసరే కమ్యూనిస్టులను గెలిపించకూడదనే నిబంధనలతో ప్రచారం చేయబట్టి అప్పుడు కాంగ్రెసు గెలిచింది. కాని యిప్పుడు ప్రజలు కమ్యూనిస్టుపార్టీని నిజస్వరూపాన్ని గుర్తించి, ప్రమాదాన్ని కూడా గుర్తించారు. కాబట్టి వారిప్పుడు కమ్యూనిస్టుపార్టీ పరిపాలనకు అంగీకరించరు. అందువల్ల యీ సార్యాయం ఏమి వాసరే కాంగ్రెసును గద్దెనుండి తింపాల్సిందే అని ప్రతిపక్షాల వారందరు నిశ్చయించారు అని శ్రీ రంగా వివరం చేశారు.

కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ మహాసభ యీ ఉదయం యిక్కడ భాగ్యలక్ష్మీలో ప్రారంభమయింది. కృష్ణాజిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ చల్లగుళ్ల నాగభూషణం స్వతంత్రపార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ మహాసభకు ఆచార్యరంగా, రాష్ట్ర పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, ఆంధ్రప్రదేశ్ టీపీఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి, గొట్రెపాటి వెంకట సుబ్బయ్య, మంకర సత్యనారాయణ, ఏలేటి శేషగిరిరావు, కొత్తూరి వెంకటేశ్వర్లు, కె. రోశయ్య, పిన్నమనేని భూపతిరాయుడు, బి. వెంకటేశ్వరరెడ్డి మొదలగు ప్రముఖులు హాజరైనారు. జిల్లాలోని అన్నిప్రాంతాల నుండి సుమారు 400 మంది ప్రతినిధులు యీ మహాసభకు హాజరైనారు.

శ్రీ మంకర పత్రనా మహాసభకు అధ్యక్షత వహించారు. ఆచార్యరంగా మహాసభను ప్రారంభించారు. శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ఎన్నికలనిధికి స్వతంత్రపార్టీ కార్యకర్తల విరాళాలకు విజ్ఞప్తి చేశారు. 10 లక్షల రూపాయలు సేకరించాలని నిర్ణయం జరిగిందని వివరం చేశారు. అప్పటి కప్పుడే రెండు మూటలవర్తో రూపాయలు విరాళం సేకరించబడింది.

శ

# మరో 29 పరిశ్రమలకు లైసెన్సుల మినహాయింపు

## చేనేత పరిశ్రమకు అర్థిక సహాయ సంస్థ ప్రభుత్వం పరిశీలన: డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 14 : రాష్ట్రంలో చేనేత పరిశ్రమను మరింత చేయ టానికి వచ్చే సైన్సైయిల్ కాంప్రిహెన్సివ్ పథకం ప్రకారం విద్యుత్ పరిశ్రమలో పుష్కలమైన చౌకైన విద్యుత్ అందించే విధంగా ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడించారు. ఇంత వరకు రెండు వస్త్రాల అట్టి పరిశ్రమలకు మినహాయింపు లభించినట్లు తెలిపారు.

సైన్సైయిల్ కాంప్రిహెన్సివ్ భవనం ప్రారంభోత్సవం సందర్భంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్థిక మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి ఆవిష్కరించారు.

దేశపు ఐక్యతకు ఇప్పుడు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్థిక మంత్రి కోరారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి బాగా పనిచేయడానికి వీలుగా, సైన్సైయిల్ కాంప్రిహెన్సివ్ అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్ని విధాల సహకారం చేయగలదని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి బాగా సహాయపడటానికి వీలుగా, సైన్సైయిల్ కాంప్రిహెన్సివ్ అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్ని విధాల సహకారం చేయగలదని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు.

ఇటువంటి పరిశ్రమలకు ఇప్పటి వరకు రెండు వస్త్రాల అట్టి పరిశ్రమలకు మినహాయింపు లభించినట్లు తెలిపారు.

సైన్సైయిల్ కాంప్రిహెన్సివ్ భవనం ప్రారంభోత్సవం సందర్భంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్థిక మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి ఆవిష్కరించారు.

దేశపు ఐక్యతకు ఇప్పుడు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్థిక మంత్రి కోర

## గంటల పంచాంగం

శ్రీవికారినామ సం. కార్తీక శు. తదియ మంగళవారం

1966 సం. నవంబరు 15 మంగళవారం: సూర్యోదయం: ఉదయం: వ. 2.31, సూర్యాస్తమయం: వ. 5.13, వర్జ్యం: వ. 1 21 మొదలు 3.56 వరకు

1966 సం. నవంబరు 16 బుధవారం: సూర్యోదయం: వ. 1.59, సూర్యాస్తమయం: వ. 5.46, వర్జ్యం: వ. 3.2 మొదలు 4.40 వరకు.

ఆంధ్రపత్రిక

ఎరుగలేయని యెవరించిన
కరవర యుప్రియము తన మనంబునకగు దా
కొరుకుకు నవి సేయకునిది
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీవికారినామ సం. కార్తీక శు. తదియ మంగళవారం

## కేంద్రంలో మార్పులు

—:o:—

కేంద్ర మంత్రిమండలినుంచి శ్రీనందా పోయినందువల్ల దేశానికి వచ్చే ప్రమాదము ఏమీ లేదు. ఆయనను అట్లా పంపించివేసినందుకు ఎవరూ విచారించడం లేదు. అసలీవని ఎప్పుడో జరిగివుంటే బాగుండేదని కూడా అనుకునే వాళ్లు ఉన్నారు. కాని ఆ తరువాత నడచిన వృత్తాంతమే బాగుండి లేదు. ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురిని, వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షాను కూడా ప్రధాన మంత్రి మంత్రిమండలిలోనుంచి తొలగించిన దలచినట్లు వార్తలు వచ్చాయి ఆ తరువాత అతుల్య ఘోష్, ప్రభృతులు అడ్డుపడి నందువల్ల ఆ ప్రయత్నం విరమించబడిందని మరికొన్ని వార్తలు వచ్చాయి. ఇప్పుడు కేంద్ర మంత్రిమండలిలో జరుగుతాయనుకున్న, జరిగిన మార్పులను గురించి రహస్యం గాని, గోప్యతగాని ఏమీ లేక సర్వమూ వీడిబజారులో జరిగినట్లు జరిగిపోయింది.

ఇందువల్ల ప్రధాన మంత్రికి గాని కాంగ్రెస్ సంస్థకు గాని ఏమి ప్రతిష్ట లభించిందో అర్థం గావడం లేదు. కేంద్ర మంత్రి మండలిలో మార్పులు చేయడం మొదలైన అధికారం అంతా రాజ్యాంగరీత్యా ప్రధాన మంత్రికి ఉన్నది. అయితే ఆ అధికారాన్ని ఇప్పుడు ప్రధాని తమకుగాని, కేంద్ర మంత్రిమండలికిగాని ప్రతిష్టను తెచ్చిపెట్టే విధంగా వినియోగించారా అన్న దే సమస్య అయిపోయింది. శ్రీ నందాను దేశీయాంగమంత్రి పదవినుండి తొలగిస్తూ ఆయన రాజీనామాను అంగీకరించడానికి నిశ్చయించుకున్నప్పుడే ప్రధానమంత్రి ముందుగానే దేశీయాంగ శాఖకు ఎవరిని వెయ్యాలో తాము ఆలోచించుకొనడమేగాక, ఇతరులతో కూడా ఆలోచించి వ్యవహరించి ఉంటే బాగుండేది. ఎందుచేతనంటే పార్టీ నాయకత్వానికి శ్రీమతి గాంధి ఎన్నిక జరగవలసిన పద్ధతిలో జరగ లేదు. ముఖ్యమంత్రులు పార్లమెంటరీ పార్టీతో సంబంధం లేకుండా ఇతరులు ఆమెను నాయకత్వానికి నిశ్చయించారు. ఇప్పుడు ఆమెకు ఉన్న స్వాతంత్ర్యం పరిమితమైనది అందుచేతనే ఒక్క దేశీయాంగశాఖకు మంత్రిని వెయ్యడమంటే ఇంతహంగామాను గడివవలసి వచ్చింది. మూడు శాఖలు మారిస్తేనే గాని దేశీయాంగ శాఖకు మంత్రి అంటూ కుదరలేదు తీగను కదలిస్తే డొంక అంతా కదిలిం రామెతి ఇక్కడి అన్వర్థం అవుతున్నట్లు తోస్తుంది.

అంతేగాక మార్పులు చెయ్యడంలో శ్రీమతి గాంధి తమ స్వంతి ఆలోచనను అనుసరించిగాక, ఇతరుల సలహాను బట్టి వ్యవహరించారని, ఇటువంటి సలహాలు ఆమెకు ఈ విషయంలోనే గాక, ఇంకా ఇతర విషయాలలో కూడా లభిస్తున్నాయని, అయితే ఆ సలహాలను పాటించినందువల్ల జరుగుతున్న మేలుకన్నా కీడు అధికంగా ఎదురు అవుతూ ఉన్నదని ఆరోపణలు విన్పిస్తున్నవి డా॥ రామమనోహర్ లోహియా ఈ రకమైన ఆరోపణను శక్తివంతమైన మాటలలో దాదిగి వ్యక్తం చేశారు. పైగా ఇప్పుడు జరిగిన ఈ మార్పుల వలన అయిన ప్రయోజనం ఏమిటో అర్థం కాకుండా ఉంది.

దేశీయాంగశాఖను శ్రీ చవాన్‌కు అప్పగించాలన్న ఎట్టుదలతో ప్రధానమంత్రి వ్యవహరించినట్లుకూడా తోస్తున్నది, ఆ శాఖను ఆయనకు ఒప్పగించినందువల్ల దేశానికి, కేంద్రానికి ఒరిగి వచ్చే దేమో అర్థం కావడం లేదు. ఎందుచేత నంటే కేంద్రంలో అన్ని ప్రధాన నిర్ణయాలు ముఖ్యంగా దేశంలో శాంతి భద్రతలకు సంబంధించిన నిర్ణయాలు సమిష్టి బాధ్యతపై జరుగవలసి ఉంటుంది. దేశీయాంగ శాఖను సమర్థమైన మంత్రి నిర్వహించాల్సిన మాట నిజమే అయినా ఇట్లా ఇప్పుడు మంత్రిమండలిలో ఎవరినో మార్చి ఇన్ని మార్పులు తెచ్చిపెట్టడానికన్నా బయటనుండి ఎవరినో సమర్థులైన నాయకుని తెచ్చి ఆయనకు ఆ శాఖను అప్పగించివుంటే నిష్ప్రయోజకాలైన ఇన్ని మార్పులు కేంద్ర మంత్రి మండలిలో అవసరమయ్యేవే కావు. పైగా ఇప్పుడు శ్రీ చవాన్ దేశీయాంగశాఖ మంత్రిగా వేయడంవల్ల ఆ శాఖలో మామూలు వలసిన పనులనుకూడా కొన్నింటిని ప్రధానమంత్రి చూస్తూ ఉండవలసిన అవస్యకత ఏర్పడిపోయినట్లు ఉన్నది ఇప్పుడు శ్రీ నందా రాజీనామా మూలంగా కేంద్రంలో తాము తలపెట్టిన మార్పులను సాధించడంలో ప్రధానమంత్రి కృతకృత్యురాలు కాలేకపోయినారనే చెప్పవలసి ఉంది. పైగా ఈ మార్పులలో నడిచిన్నట్లే చెప్పబడుతున్న కథలను బట్టి దేశంలో కేంద్రం ప్రతిష్ఠ దిగజారిపోయింది. ఈ కథలు నిజం కావచ్చు, కాకపోవచ్చు కానీ బ్రహ్మాండంగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ వచ్చిన కథలనుబట్టి చూస్తే, ఈ మార్పులను జరిపిన పద్ధతిలో, అసలు మార్పులలో, ఆ మార్పులకు సంబంధించిన ఆలోచనలలో వ్యవహార దక్షతగాని, రాజనీతిగాని ఎంతమాత్రము వ్యక్తం కావడం లేదు. కేంద్రంలో నిజంగా కొన్ని మార్పులు అవసరమేనని అంగీకరించినా, ఇప్పుడు మార్పులు జరిగిన పద్ధతిమాత్రం దేశానికికూడా గౌరవం తెచ్చిపెట్టేదిగా లేదు.

—:o:—

## భద్రతామండలి సభ్యత్వం

భద్రతామండలికి భారత దేశము ఎన్నిక అయింది ఆ మండలిలో భారత్‌కు సభ్యత్వం లభించింది ఇది రెండు సంవత్సరాల పదవి. ఈ పదవిలో ఉండగా భారత దేశం ప్రపంచం పట్ల కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలను నిర్వహించడమే గాక, తన ఇష్టపద్ధతులను కూడా కొన్నింటిని సాధించుకొనవలసి ఉంటుంది. ఇది మొదటి విషయం.

రెండవ విషయం ఏమిటంటే ఇప్పుడు ఈ ఎన్నిక సందర్భంలో బహిర్గతమైన విషయాలను బట్టి, భారత దేశం ఎంతవరకు తన ఇష్టపద్ధతులను, ఆలోచనలను పునరాలోచన చేసుకొంటుంది అన్నది. ఇప్పట అరబ్ రాజ్యాలు భారత్ పట్ల ప్రదర్శించిన వైఖరి ఎంతమాత్రం ఉపయుక్తంగా లేదు. ఎవరియందు మనం విశ్వాసం ఉంచి వ్యవహరిస్తూ ఉన్నామో, వారు మనయందు అంతటి ఆదరంతో వ్యవహరిస్తున్న జాడ కనిపించదు. ఇప్పుడు ఈ ఎన్నికలో భారతదేశం విజయం పొందిందంటే, మనకు కూర్చిన మిత్రులైనవారి బలంవల్ల లభించిందని చెప్పలేము. కాబట్టి ఈ రాజ్యాల పట్ల మన విధానాన్ని గూర్చి పునరాలోచన చెయ్యవలసిన అవసరం ఉన్నట్లు కనిపిస్తుంది.

ప్రపంచంలో పరిస్థితులు మారినా, మన విధానాలు మాత్రం మారకుండా అట్లాగే నిలిచిపోతున్నాయి అందువల్లనే అంతర్జాతీయ రంగంలో భారత దేశం ప్రవక్తి తగ్గిపోతున్నది. ఈ దేశానికి విలువ లేకుండా పోతున్నది ఇప్పుడు భద్రతా మండలి ఎన్నికలో మనం మన శక్తివలన గాక, ఇతర దేశాల స్వప్రయోజనాలు ఇప్పట కలసివచ్చి, ఇప్పట మనల్ని గెలిపించాలేమోనన్న ఆలోచనను కూడా చెయ్యవలసిన అవసరం ఉంది. అట్లా మారినా, మన విదేశాంగ విధానాన్ని గురించి, ఆయా దేశాలతో మన సంబంధ బాంధవ్యాలను గురించి పునరాలోచించుకోవలసి ఉన్న అవస్యకత, ఈ ఎన్నిక మూలంగా మరింత స్ఫుటమై కనిపిస్తున్నది.

ప్రధానమంత్రి ప్రత్యేక ఆసక్తి తల పెట్టిన

# కొత్త వ్యవసాయాభివృద్ధి కృషికి అమెరికా సహాయం

భారత ఆర్థికాభివృద్ధి, వ్యవసాయరంగం, యు. ఎస్. పి. ఐ. డి.—1967 అనే విషయం మీద ఇందులో వివరించదలచాను. ఇది చాలా విస్తృతమైన విషయం. అయితే ఈ విషయంలో వివిధ అంశాలు అన్నీ ఒకతామరలో ముక్కల వంటివే. వ్యవసాయరంగం అన్నిటికీ పెద్దది. ఈ రంగం అన్నిటికంటే ముఖ్యమైనదన్న విషయాన్ని ఈ నాడు మనందరికీ కంటె ఎక్కువగా గుర్తించటం జరిగింది. భారత ఆర్థికాభివృద్ధి ఈ నాడున్న దశలో వ్యవసాయరంగం ఈ అభివృద్ధికి ఆధారభూతమైనదన్న గుర్తింపు అయింది. భారత ప్రభుత్వం కోరికపై అమెరికా ప్రభుత్వం వచ్చే సంవత్సరంలో వ్యవసాయరంగానికి మిగతా అన్నిటికంటె చాలా హెచ్చుగా ప్రత్యక్ష, పరోక్ష సహాయం అందజేయాలనుకొంటున్నది.

ఒక విధంగా ఇది మనకు కొత్త కాదు, మొదటి నుంచి భారతదేశంలో మన సాంకేతిక సహాయ కార్యక్రమం వరంగా వ్యవసాయ రంగానికే ఎక్కువ సహాయం లభించింది. అనేక సంవత్సరాంపాటు ఈ రంగంలో ముఖ్యమైన ప్రాజెక్టులకు సహాయం అందజేశాము.ముఖ్యమునుగా పేద్దవు నీటిసౌకర్యాల నిర్మాణానికీ, విద్యుచ్ఛక్తి వసతికాలకు అప్పులిచ్చి తోడ్పడ్డాము. ట్రాంబే ఎరువుల ఫ్యాక్టరీ విదేశీ ద్రవ్య సహాయం అందజేశాము. అంతేకాదు. భారత దేశానికి సహాయం అంద జేస్తూన్న దేశాలలో అమెరికా మొదట ఎరువులనిచ్చుటకు అప్పులిచ్చి తోడ్పడింది.

అయినప్పటికి గత 12 మాసాలుగా భారత ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధి కృషికి ప్రత్యేకంగా హెచ్చు ప్రాధాన్యం ఇచ్చి వ్యవహరిస్తున్న విషయం మేము గుర్తించాము. ఇంతకు చాలా హెచ్చిస్తున్నాము. ఈ ముఖ్య కృషికి మా సహాయం కూడా హెచ్చించవలసిన అవసరాన్ని మేము గుర్తించాము.

అదలు విషయం చర్చించతోడియే ముందు 1967లో భారతఆర్థిక స్థితిగతులను గురించి ఒక్క మాట. దీనినే మేము ఆమెరికాలో స్వల్ప కాలిక అంచనా అంటాము. మేము ఇదివరలో నిర్వహించిన ఉద్యోగం ఈ మనలకు సంబంధించినదే. మొత్తం ఆర్థిక స్థితిగతులను గురించిన స్వల్పకాలిక అంచనాలు తయారు చేస్తుండేవాడిని. సంవత్సరం 15 నెలల కాలానికి ఈ అంచనాలు తయారు చేస్తుండేవాడిని. ఈ పనిలో వాకుండి అనుభవం దృష్ట్యా ఒక్క మాట చెప్పగలను. రాబోవు 12 మాసాలలో ఆర్థిక పరిస్థితులు ఇండియాలో ఎట్లా ఉంటాయని చెప్పటం తేలిక. ఈ విషయంలో మొన్నటి ఇక్కడ ఎదుర్కొన్నంత మనస్సు వా అనుభవంలో ఎన్నడూ ఎరుగను.

ఈ ఆర్థిక అంచనా (పూహాగానాలు) అనుసరించగా రూపొందించినట్లయితే, అవి తరచు తప్పుపోవు. ఇవి అనేక ఇతర వాటి మీద ఆధారపడి ఉంటాయి. వీటిలో కొన్ని ఆర్థిక స్వభావం. ఉదాహరణకు, దేశ, విదేశ, రాజకీయ పరిస్థితుల మీద ఇవి ఆధారపడి ఉంటుంది. దేశపు విదేశ ద్రవ్యాధారాలపై ఇది ఆధారపడి ఉంటుంది. ద్రవ్యోల్బణం ఏర్పడకుండా నివారించుకొనటంపై ఇది ఆధారపడి ఉంటుంది. ఇట్లా అనేక కారణాల మీద ఇది ఆధారపడి ఉంటుంది. కాగా భారతదేశంలో వ్యవసాయిక అంచనాలు వాతావరణ పరిస్థితుల మీద ఇది ఆధారపడి ఉంటాయని మనకు తెలుసు.

అయినప్పటికీ ఆర్థికభావిలో ఆర్థిక పరిస్థితులు మెరుగుగా ఉండగల అవకాశం కనుపిస్తున్నది. 1967లో వాతావరణం గత రెండు సంవత్సరాలలోలాగా అనుకూలంగా ఉండబోదనే అందరం ఆశిస్తున్నాము. దేశ ఆర్థిక రంగంలో, అటు వ్యవసాయ రంగంలోనూ ఇటు తదితర రంగాలలోను గట్టి అనుకూల శక్తులు పని చేస్తున్నాయి.

వ్యవసాయేతర రంగం విషయానికి వస్తే గత కొద్దికాలం నుండి పారిశ్రామిక ఉత్పత్తులు ఉధృతం దేశంలో పారిశ్రామిక ఉత్పత్తులు ఉధృతం అయినట్లు కనుపిస్తున్నవి. ఇంకుకు చాలా పెట్టిస్తున్నాము. ఈ ముఖ్య కృషికి మా సహాయం కూడా హెచ్చించవలసిన అవసరాన్ని మేము గుర్తించాము. అయితే అట్టిచోటికి ముఖ్యకారణం తిరుగుబాటులు. ఇతర దేశాల నుండి తిరుగుబాటు చేసుకోవలసి వచ్చిన ముడి పదార్థాలను, యంత్ర భాగాలను, విడిభాగాలను, వస్త్రక్రయులు తెప్పించుకొనవలసి వచ్చినది. ఇప్పుడు ఈ పరిస్థితిలో త్వరగా మారు వస్తున్నది.

గత జూలై నెలలో దిగుమతుల రైసెన్సులను హెచ్చించిన ఫలితంగా, ప్రాజెక్టులకు ముడి సరుకుని సహాయం లభించటం ప్రారంభమైనవి ఫలితంగా, మొత్తం దిగుమతుల పద్ధతిలో చాలా వరకు విస్తరించాలని పడలించిన ఫలితంగా, ఈ తీవ్ర అవరోధాన్ని త్వరగా తొలగించటం జరిగింది.

అయితే ఇది జరిగినంతనే మళ్లీ పారిశ్రామిక ఉత్పత్తులు తటుక్కున పెరుగవు. ఇందుకు ఇతర కారణాలు అడ్డు కావచ్చు. అయితే, ఈ దిగుమతుల విధానాన్ని పడలించిన ఫలితంగా మరీ దురదృష్టకరంగా అనుకూల కారణాలన్నీ కూడితే తప్ప వచ్చే కాలపు మాసాలలో పారిశ్రామికోత్పత్తులు పెరుగాలి.

వ్యవసాయరంగంలో వచ్చే సంవత్సరంలో విస్తరణ ఉంటుందని ఆశించడానికి దీర్ఘకాలిక దోహదం. ప్రతి సంవత్సరాలలో వాతావరణ పరిస్థితులు మరీ తారుమారైనందున వ్యవసాయోత్పత్తులలో దీర్ఘకాలిక ప్రతిపాదికపై జరుగవలసిన పెరుగుదల విషయం మరచి పోవటం జరిగింది. అయితే ఈ దీర్ఘకాలిక వృద్ధి దాని ముఖ్యమైనది.

ఇది గొప్ప విజయం. ఇందులో ఇంకా వృద్ధి ఉంటుందనుకోవచ్చు.

1951 నుంచి భారత వ్యవసాయరంగంలో పంటకి మూడు కాలం శెక్కుడు అభికోత్పత్తి జరుగుతూ వచ్చింది. 1950—51లో ప్రారంభమైన ప్రణాళికా పద్ధతిలైన అభివృద్ధి కృషికి ముందు 20, 30 సంవత్సరాల పాటు అసలు అభివృద్ధి అనేది ప్రాధాన్యంగా ఉన్నది. ఆ తరువాత ఈ అభివృద్ధి ప్రారంభమైంది. భారత ప్రభుత్వం తొలి ఎనిమిదిలో జరిపిన అభివృద్ధి కృషి, ఈ అభివృద్ధి కార్యక్రమాలకి తోడ్పడే యు. ఎస్. పి. ఐ. డి. దానికి ముందు దాని మనలు చేసిన పంట్లకు పంటలు జరిపిన కృషి ఈ అభివృద్ధి లో దోహదపడినవి. వాతావరణ పరిస్థితి మరింత మంచి అభివృద్ధి.

ఇట్లా అభివృద్ధి ప్రారంభమైన ఈ అభివృద్ధి కార్యక్రమాలు సడలకుండేటి మంచి ఆధారమేమీలేదు. మామూలు రిక్కం ప్రకారం పెరుగుతూ పెరుగు పంపిణీలు తీవ్ర మైన అవాస్తవికత పరిస్థితులు తీర్చుటం వంటి ప్రయోగాలు అందుకాలు తప్పుల పరియక జరిగింది. ఈ పరిస్థితుల దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రచించి ప్రణాళికలు అమలు జరుగుతున్నవి. దీనివలన కూడా ఎన్నో పంటల ఉత్పత్తి పెరిగింది. ఇట్లా పంటల ఉత్పత్తి పెరుగుటకు ఈ పరిస్థితులు కారణమైనవి

## వ్యవసాయ పన్ను వివరాలు

విజయవాడ, 14 11 66 [illegible] 10—11—66 నాడు [illegible] 100 [illegible] '20 పుట్టి [illegible]).

### ధాన్యం

| | | |
|---|---|---|
| పంబర్లు : | 75 కి. | 100 |
| విజయవాడ | రు. 35 25 | 47 00 |
| గుడివాడ | 35.25 | 47.00 |
| పిఠాపురం | | |
| బస్తాల్లో : | | |
| విజయవాడ | 29.25 | 39.00 |
| కానూరు గూడెం | 29.25 | 39.00 |
| గుడివాడ | 29.25 | 39.00 |
| [illegible] | — | — |
| [illegible] | | |
| కానూరు గూడెం | 35.25 | 43.00 |
| పప్పూరు : | | |
| [illegible] | — | — |
| మొలకొలుకులు : | | |
| పెద్దూరు | 35.25 | 47.00 |

### మిల్లు బియ్యం

| | | |
|---|---|---|
| పంబర్లు | | 00 కి. |
| విజయవాడ | | 76 02 |
| గుడివాడ | | 76.02 |
| బస్తాల్లో : | | |
| విజయవాడ | 63.45 | |
| కానూరు గూడెం | 63.45 | |
| గుడివాడ | 63.45 | |
| [illegible] | — | |
| పెన్నుకృష్ణ కొటాకులు : | | |
| కానూరు గూడెం | 69.73 | |
| [illegible] : చిత్తూరు | — | |
| [illegible] : అముదాలవలస | — | |
| మొలకొలుకులు: పెద్దూరు | | 76.02 |

### పేరుకల నగ

| | | |
|---|---|---|
| [illegible] : విజయవాడ | | 128.26 |
| [illegible] | | |
| [illegible] | | 130.25 |
| [illegible] | | 115.55 |
| [illegible] విజయవాడ | | 200.00 |
| [illegible] | | |
| [illegible] | | 177.00 |
| [illegible] | | 184.00 |
| [illegible] విజయవాడ | | 391.00 |
| [illegible] | | |
| [illegible] | | 360.00 |
| [illegible] | | 364.44 |

### ఉప రాలు

| | | |
|---|---|---|
| [illegible] విజయవాడ | 80.00 | |
| [illegible] | 81.00 | |
| [illegible] | — | |
| [illegible] విజయవాడ | 138.00 | |
| [illegible] | 144.00 | |
| [illegible] | — | |
| [illegible] | 111.00 | |
| [illegible] | 110.00 | |
| [illegible] | — | |
| [illegible] | — | |
| [illegible] విజయవాడ | | 160.00 |

### జొన్నలు

| | | |
|---|---|---|
| [illegible] | తెల్లవి : | |
| [illegible] | పచ్చవి | 50.00 |

### బెలం

| | | |
|---|---|---|
| [illegible] : | 1 వ రకం | 84.00 |
| | 3 వ రకం | 75.00 |
| [illegible] : | మొదటిరకం | 114.00 |
| | మూడవరకం | 95.00 |
| [illegible] : | మొదటి రకం | |
| | మూడవరకం | 72.00 |
| [illegible] : | మొదటిరకం | 91.00 |
| | మూడవరకం | 87.00 |

### ఉడిపప్పు

| | | |
|---|---|---|
| [illegible] : | అమెరికన్‌రకం | 1236.36 |
| | దేశవాళి | 1045.45 |
| | అడ్డతి | 936.36 |
| | ముక్కలు | 790.90 |

### ముర్పి

| | | |
|---|---|---|
| [illegible] | బి. 2. ఒకటవరకం | 630.00 |
| | బి. రెండు 2వ రకం | 620.00 |
| | బి. 2. కర్ర రకం | — |

### నెయ్యి

| | వేలాడి | నేతవారి |
|---|---|---|
| [illegible] | 805.00 | 815.00 |

### కొబ్బరికాయలు

| (వెయ్యింటికి ధరలు) | కొత్తవి: | పాతవి |
|---|---|---|
| విజయవాడ : | 320.00 | 375.00 |
| [illegible] : | — | — |
| [illegible] : | 270.00 | 365.00 |

### పసుపు

| | | |
|---|---|---|
| [illegible] : | కొమ్ములు | — |
| | కొమ్ములు | — |
| | దుంపలు | — |
| [illegible] : | కొమ్ములు | 110.00 |
| | దుంపలు | 98.00 |

### జనపనార

| | | |
|---|---|---|
| విజయనగరం : | మొదటిరకం | 109.85 |
| | రెండవరకం | 104.49 |
| | మూడవరకం | 93.77 |
| [illegible] : | మొదటి రకం | 102.33 |
| | రెండవరకం | 94.66 |
| | మూడవరకం | 89.00 |

## శ్రీశైలం పాదాలకు పారిశ్రామిక శిక్షణ కేంద్ర విద్యార్థుల సమ్మె

మార్కాపురం, నవంబరు 10 : శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని పారిశ్రామిక శిక్షణ కేంద్ర విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారము కావాలంటూ శిక్షణ కేంద్రమునకు వెళ్లకుండా సమ్మెచేసి పాటశాలముందు బైఠాయించి సమ్మె చేశారు.

# కేరళలో ప్రతిపక్షాల చర్చలు వాయిదా

## పార్లమెంటు స్థానాల కేటాయింపు విషయమై నిర్ణయానికిరాని పరిస్థితి: తిరిగి 19 న సమావేశం

కాలికట్, నవంబరు 14: రాష్ట్రంలోని 19 పార్లమెంటు స్థానాల కేటాయింపు విషయంలో కేరళలోని ఏడు ప్రతిపక్షాల వాయకూటమధ్య జరిగిన చర్చలు వాయిదా పడ్డాయి. 19 స్థానాలను ఈ ఏడు పార్టీల మధ్య కేటాయింపు చేసే విషయమై చర్చలు జరిగాయి.

నవంబర్ 19, 20 వ తేదీలలో ఎర్నాకులంలో వాయకూట సమావేశమై పార్లమెంటు స్థానాల కేటాయింపు విషయం, ఇతర సమస్యలను చర్చించగలమని రెండు రోజుల్లోపు కొనసాగిన చర్చలకు అధ్యక్షత వహించిన మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. అచ్యుతమీనన్ విన్న ప్రకటించారు.

133 శాసన సభ స్థానాల పంపిణీ విషయంలో వాయకూట మధ్య ఒప్పందం కుదిరింది. విన్న జరిగిన చర్చల సరళిని శ్రీ మీనన్ వివరించలేదు.

చర్చలు ముగియడానికి చాలా ముందుగానే ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, కె. చంద్రశేఖరన్‌లు, మహాసభలకు వెళ్ళిపోయారు. చర్చలు విన్నంతో పూర్తి అయినవి చాలామంది వాయకూటకు పత్రికా విలేకరులకు సరిగా ఇవ్వలేదు. పార్లమెంటు స్థానాల విషయంలో కొన్ని చిక్కులు తలెత్తాయని, వ్యవసంఘటనకు తేడాలు అగ్ర వాయకూటకులు చెప్పారు. వాయకూటకు ఇతర సమస్యలు వున్నందుకు చర్చలు వాయిదా వేయడం జరిగిందన్నారు.

13 స్థానాల విషయంలో ఒప్పందం కుదిరిందని ఐక్య సంఘటన వాయకూటకు చెప్పారు. వీటితో అతివాద కమ్యూనిస్టు పార్టీకి ఆరు, మితవాద కమ్యూనిస్టు పార్టీకి మూడు, ముస్లిం లీగ్ : రెండు, ఎస్. ఎస్. పి. కి. ఒకటి, ఆర్. ఎస్. పి. కి ఒకటి లభిస్తాయి.

మలబార్‌లో ఎస్. ఎస్. పి, ముస్లింలీగ్‌లు రెండేసి స్థానాలు కావాలని కోరాయని అయన చెప్పారు. దక్షిణ తిరువాన్కూరు ప్రాంతంలో ఒక స్థానం విషయమై ఉభయకమ్యూనిస్టు పార్టీలు పట్టుపడుతున్నాయి. ఎర్నాకులం సమావేశంలో ఈ అభిప్రాయభేదాల విషయం సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. అల్పమైన సమస్యలపై చర్చలు విఫలం కావని కూడా ఆయన చెప్పారు.

కేరళలో ప్రతిపక్షాలు పాలించిన పమ్మె కృత జాతీయ స్థాయిలో పమ్మెకృతకు దారి తీయలేదా [illegible] కమ్యూనిస్టు మండలి (మితవాద) ప్రధాన కార్యదర్శి శ్రీ వి. అచ్యుతమీనన్ చెప్పారు. అధికారిక కాంగ్రెసు అప్పుడు విధానాలు పటిష్టంగా ఎదుర్కొనడం జరుగుతుందన్నారు.

ప్రజల అర్థికకష్టాలు మాత్రమే కాక దేశీయ, అంతర్జాతీయ మధ్య వాటిల్లుతున్నందు కాంగ్రెసువారి తప్పుడువిధానాల వల్ల ముఖ్యంగా ఈచుప్పు సంభవిస్తున్నదని ఆయన అన్నారు.

జాతీయస్థాయిలో అలాంటి పమ్మెకృతను సాధించడానికి అవసరమైన వ్యాగాన్ని చేయడానికి తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ చెప్పారు. రాజకీయ మితవాద పార్టీలు కూడా సంసిద్ధం కావాలన్నారు.

బెంగాల్‌లో హామీపత్ర అక్కసంఘటన విషయమైనందుకు అయన విచారం వ్యక్త పరచారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణిని అన్ని పార్టీలు అవలంబించి ఇతరులమీద నేరారోపణ చేయకుండా ఉంటే ఏ సమస్యకైనా పరిష్కారం కష్టసాధ్యం కాదన్నారు.

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పాలన్న ఆంధ్రుల కోర్కెలను ఆయన బలపర్చారు. ప్రజల కోర్కెలను ప్రభుత్వం మన్నించగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

—:o:—

## బాలరాజ్ మధోక్ ప్రభృతుల అరెస్టు

### రాష్ట్ర జనసంఘం నిశితవిమర్శ

గుంటూరు, నవంబరు 12: అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాలరాజుమధోక్ తదితర నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసినందుకు ప్రదేశ్ జనసంఘం పార్లమెంటరీబోర్డు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించింది.

మూడురోజులపాటు కొనసాగిన ఈ బోర్డు సమావేశానికి రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ జె. వై. నారాయణ అధ్యక్షత వహించారు.

గతవారం ఢిల్లీలో గో వధ వ్యతిరేక ప్రదర్శనల సందర్భంగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు ఇంటిముందు జరిగిన దాడి, ఆయనకు వ్యతిరేకమైన కొందరు కాంగ్రెసువాదుల ప్రోద్బలంతో జరిగినదేనంటూ, ఆనాటి సంఘటనలను గూర్చి ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలని శ్రీ నారాయణ సూచించారు.

రాష్ట్ర జనసంఘం పార్లమెంటరీబోర్డు 110 శాసనసభ స్థానాలు, 10 లోకసభ స్థానాలు వచ్చిన దరఖాస్తులను పరిశీలించింది. అభ్యర్థుల మొదటి జాబితాను సూర్యాపేటలో విడుదల చేయుటం జరుగుతుందనీ, నవంబరు 25 వ తేదీనుంచి 27 వ తేదీ వరకూ అక్కడ పార్టీ రాజకీయతరగతులు జరుగుతాయనీ కూడా ఆయన చెప్పారు.

## శ్రీ శ్రీ కి సోవియట్ భూమి నెహ్రూ అవార్డు

### పత్రికా రచనలో కరంజియాకు

న్యూఢిల్లీ, నవంబరు 13 : భారతి సోవియట్—భారత దేశాల మధ్య స్నేహితి కృషిసేవనందుకుగాను సోవియట్ భూమి నెహ్రూ అవార్డు కమిటీవారు మన దేశంలోని బహుమతుల రచయితలకు, బహుమతి పాత్రి కేయులకు బహుమతులు ఇచ్చారు.

దేశంలోని మూడు వందలమంది ప్రముఖ రచయితలు, పాత్రికేయులు పంపిన రచనల నుండి ఎన్నిక చేసి యీ బహుమతులను యిచ్చారు.

సాహిత్యంలో యీ దిగువవారికి బహుమతులు ఇచ్చారు: శ్రీయుతులు శ్రీ శ్రీ, డాక్టర్ హెచ్. ఆర్. ఖచర్, సురేంద్ర మోహన్ దాస్, సుధానందభారతి, కిషన్‌చందర్. వీరికి ఒక్కొక్కరికి రు. 3 వేలు వంతున నగదు ఇస్తారు.

పాత్రికేయులలో యీ దిగువవారికి ఒక్కొక్కరికి రు. 2500 వంతున నగదు యిస్తారు. శ్రీయుతులు వి. ఆర్. కృష్ణయ్యర్, దక్షిణారంజన్‌బాసు, ఆర్. కె. కరంజియా, రణబీర్‌సింగ్, పి. వి. గాడ్గిల్.

బహుమతి విజేతలను రెండు వారాలపాటు రష్యాలో పర్యటనకు కూడా తీసుకువెడతారని అవార్డు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. పి. ఎస్. మీనన్ చెప్పారు. ఈ బహుమతులను యీనెల 15 వ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి యిస్తారు.

"రష్యాను గురించి మీకేమి తెలియును" అని పిల్లలకు పెట్టిన పోటీలో ముగ్గురు బాలురకు, ఇద్దరు బాలికలకు బహుమతులు అభించాయి. ఈ పోటీలో నుమారు ఆరువేల మంది బాలు పాల్గొన్నారు. ఈ విజేతలు పల్లనముద్రదువద్ద ఆర్డిల్ యంగ్ పయనీర్ శిబిరంలో ఒకనెలరోజులు గడుపుతారు.

బహుమతులు పొందిన బాలలు : ప్రబోద్ నారాయణ అగర్వాల్ (అజిత్‌మల్), రమీందర్‌సాను (పంజిమల్), వి. రవీంద్రనాథ్ (అరుపుకొట్టయ్), మీర్జా మనోహర్ గైక్వాల్ (పూనా), అభిజిత్‌కు గార్‌భట్టాచార్య (కలకత్తా).

సాహిత్యంలో వెయ్యిరూపాయల వంతున పదిబహుమతులను, పత్రికా రచనలో రు. 800 వంతున పది బహుమతులను కూడా అదనంగా ప్రకటించారు.

ఈ సంఘం పోషకురాలు శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతను నిన్న జరిగిన సమావేశంలో యీ బహుమతులను ఖరారు చేశారు. లెనిన్ బహుమతి విజేత శ్రీ రసుల్ గాంజతేవ్ కూడా యీ సమావేశానికి హాజరయ్యారు.

# నెహ్రూ చెల్లించవలసిన జరిమానాల కథ

లక్నో, నవంబరు 14 : స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూకాకు సంబంధించిన కొన్ని అపక్రి దాయకమైన పత్రాలు అలహాబాద్‌లోని ప్రభుత్వ రికార్డులలో ఉన్నట్టు ఇటీవల వెల్లడైంది.

1930లో శ్రీ జవహర్‌లాల్‌కు భారతీయ శిక్షాస్మృతి 124ఎ సెక్షన్‌అనుసరించి 18 మాసాల కఠిన జైలు శిక్ష, 500 రూపాయిల జరిమానా విధించడం జరిగింది.

భారత శిక్షాస్మృతి 117వ సెక్షన్, ఆర్డినెన్స్ నం 6 (1930) ననుసరించి కూడా నెహ్రూకాకు శిక్ష విధించబడింది.

జరిమానాల మొత్తం సొమ్ము 700 రూపాయిలను వసూలు చేయవలసిందిగా కోర్టు వారు పోలీసు సూపరింటెండెంట్‌కు ఆదేశాలు పంపారు.

పోలీసు సూపరింటెండెంట్, తన డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌కు కోర్టు వారు పంపిన ఆదేశంతో పాటు క్రింది విధంగా లేఖ పంపారు :

"ఈ కేసులో ఆశించినంత లభిస్తుందని నేను భావించడంలేదు. 3280 (ఎ. డి) నంబరు గల కారు పండిట్ మోతీలాల్ నెహ్రూ పేరనే రిజిస్టరు చేయబడి ఉంది. అంతేకాక 'ఆనంద భవన్'లో ఉన్న ప్రతి వస్తువు కూడా అయనకే చెందినదని మాపోలు నాకు."

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ కర్నల్ గంజు పోలీసు స్టేషన్, అధికారికి ఆ పత్రాలు పంపుతూ తిరిగి ఇలా వ్రాశారు : "మీరు శ్రీ జవహర్‌లాల్ గదిలోకి ప్రవేశిస్తే (ఆనంద భవన్‌లో) ఆయనకు చెందిన మూటలేమలు, ట్రంక్ పెట్టెలు, తదితర వస్తువులు కనిపిస్తాయి. వాటిని మీరు జప్తు చేయవచ్చు."

పోలీసుస్టేషన్ అధికారి వెంటనే ఆనంద భవనానికి వెళ్లి, దర్యాప్తు జరిపి, తిరిగి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌కు ఇలా వ్రాశారు : "జవహర్‌లాల్ నెహ్రూకాకు చెందిన వస్తువు ఒక్కటి కూడా కనిపించలేదు. పండిట్ మోతీలాల్ నెహ్రూ పేరిచ్చిన వారెంట్ చూసి జవహర్‌లాల్‌కు సంబంధించినదేదీ ఇక్కడ లేదని చెప్పారు. జరిమానా తాను చెల్లించడానికి మోతీలాల్ నిరాకరించి, వారెంట్‌ను తిరిగి ఇచ్చివేశారు."

1931 డిసెంబర్‌లో జవహర్‌లాల్ మరోసారి అరెస్టు అయినారు. సంయుక్త రాష్ట్రాల ఆర్థికవ్యవస్థ క్రింద ఈ అరెస్టు చేయడం జరిగింది. రెండేళ్ల కఠిన జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా విధించారు.

నెహ్రూ ఈ సారి కూడా జరిమానా చెల్లించలేదు. ఆస్తులను జప్తు చేయడం ద్వారా జరిమానా వసూలు చేసేందుకు మేజిస్ట్రేటు, పోలీసు అధికారులు బయలుదేరారు. నెహ్రూకా కుటుంబానికి చెందిన ఒక మోటారు కారును వీరు స్వాధీనం చేసుకున్నారు. కారును చేరం చేస్తున్న తేదీని అలహాబాద్‌లోని రెండు ఆంగ్ల దిన పత్రికలలో ప్రకటించారు. వేలం పాట జరిగింది. దీనిలో కొద్ది మంది మాత్రమే పాల్గొన్నారు. డాక్టర్ శ్రీమతి ఎల్. సింగ్ అందరి కంటె ఎక్కువ పొమ్ముకు పాడగా పాట కొట్టి వేశారు. 1150 రూపాయిలు చెల్లించి ఆమె, కారు తీసుకు వెడుతూ, తన పేరును 'అతి రహస్యంగా' ఉంచ వలసిందిగా వేలం నిర్వహించిన అధికారిని అభ్యర్థించింది.

జరిమానా కంటె ఎక్కువ పొమ్ము వచ్చింది. కాని జరిమానా గాక మిగతా సొమ్మును కారు యజమానికి తిరిగి చెల్లించ లేదు. నెహ్రూపై గల ఇతర అప్పులకు జరిమానా క్రింద మిగతా సొమ్మును జప్తు కట్టుకున్నారు. (వాఫెన్)

## అణ్వస్త్రవ్యాప్తి నిరోధం అవశ్యకత

### రష్యా కెనడాలసంయుక్తవిజ్ఞప్తి

మాస్కో, నవంబరు 13: అణ్వస్త్రవ్యాప్తి నిరోధంపై త్వరగా ఒప్పందం జరగాలని కోరుతూ నేడు రష్యా—కెనడాలు ఒక సంయుక్త ప్రకటనను చేశాయి. కెనడా విదేశాంగమంత్రి రష్యాలో 5 రోజులు పర్యటన ముగించుకున్న తరుణంలో యీ సంయుక్త ప్రకటన విడుదలైంది. మూడు రోజుల పాటు రష్యా కెనడా విదేశాంగమంత్రులు చర్చలు జరిపారు. సమితిని పటిష్టం చేయాలని వారు తమ చర్చల సందర్భంలో ఉద్ఘాటించారు. అయితే విదేశాంగవిషయమై వారు ఒక ఒప్పందానికో, ఏకాభిప్రాయానికో వచ్చారు అనగల అవకాశమేదయినా సంయుక్త ప్రకటన యివ్వలేదు.

## బందరులో 'గయోపాఖ్యానం' నాటకం

బందరు, నవంబరు 10 : శ్రీ సి. యస్. నారాయణ నిర్వహణలో ఆటోగ్ బందరు బుట్టాయిపేట బోలులో ఎనిమిది పట్టణం థియేటరు సెంటరు వారిచే 'గయోపాఖ్యానం' నాటకం ప్రదర్శించ బడింది.

శ్రీ పరమపూజ్య కళాసమితి వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో లు.ది 31వ ప్రదర్శనం. కృష్ణుడుగా శ్రేయట్టూ కోటేశ్వరరావు, అర్జునుడుగా శ్రీ అబ్బూరి ఆదినారాయణ, నారదుడుగా అక్రూర పాత్రధారి శ్రీ జొన్నలగడ్డ సీతారామ శాస్త్రి, విదురుడు—సుభద్రగా శ్రీమతి రాజేశ్వరి మమర్థ వంతంగా తమ తమ పాత్రలను నిర్వహించారు. (వ్రచి.)

## విజయవాడ వ్యాపారంపై ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమ ప్రభావం

— ఒక సమీక్ష

విజయవాడ, నవంబరు 14 : నవాబు ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఇటీవల రాష్ట్ర మంతటా జరిగిన ఉద్యమాలు, అల్లర్లు కారణంగా, రవాణా సౌకర్యాలు పూర్తిగా దెబ్బతిని పోవడం వల్ల, ఆంధ్ర ప్రదేశ్‌కి కూడలి స్థానంలో ఉన్న విజయవాడలో వ్యాపారం గణ కొంత దెబ్బతినక తప్పలేదు. అయితే రైల్వే రవాణా విస్తృతమైనప్పటికీ, రోడ్డు రవాణా ఇంకమీంగు మామూలుగానే సాగినందున వ్యాపారానికి తగలినంత నష్టం రాలేదు.

ఇప్పటికి దాదాపు 10 రోజులకు పైగా గూడ్సుబైళ్ళు ప్రయాణం సాగక పోవటంతో రంగ తర ప్రాంతాలకు పోవాల్సిన బియ్యం రవాణా స్తంభించి పోయింది. బియ్యం రవాణా వ్యాపారం ఎక్కువగా ప్రభుత్వపరంగా జరగటంతో యితర ప్రాంతాలకు బియ్యం సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వం మీదనే వుండిపోతోంది.

కాని వర్తకులు రవాణా అంతా ఎక్కువగా రోడ్డు ద్వారా లారీలలో జరుగుతుంది. కష్టం నష్టమంతా వ్యాపారస్తులే భరించాల్సి వస్తోంది. వారు ముందుగానే జాగ్రత్తపడి రాదాయ ఒక నెల రోజుల క్రితమే కొత్త డెలివరీలు నిలిపివేసినట్టు తెలుస్తోంది. డెలివరీ అయిన సరుకును కూడా లారీ అధికారులు అతి జాగ్రత్తగా రవాణా చేసేటట్లు తెలుస్తోంది. ఎక్కడెక్కడ రవాణాకు అంతరాయం కాని, ప్రమాదం కాని కలుగ గలదని భావించ బడిందో అక్కడ ఆ రవాణా ఆపివేసినట్లు తెలుస్తోంది. అందువల్ల యిటీవల తగిలిన అలజడుల వల్ల రవాణాల్లో ఉన్న సరుకుకు నష్టం కలిగినట్లులేదు.

ఇక వాగన్లలో రవాణా అయిన సరుకును వర్తకులు డెలివరీ తీసుకోలేదు. ఆ సరుకు తమ వద్ద ఉండేదానికన్నా యీ అలజడుల రోజులలో రైల్వే అధికారుల స్వాధీనంలో ఉంచేటే ఎక్కువ రక్షణ ఉంటుందని అభిప్రాయంతోనే వర్తకులు డెలివరీ తీసుకోలేదని తెలుస్తోంది.

### ధరలు

గత : ది పదిహేను రోజులుగా క్రొత్త సరుకు లేక పోవటం వల్ల మామూలుగా ధరలు పెరగాల్సిందే. రాబోయే రోజులలో మళ్లీ అలజడులు జరగ గలవు అనే అభిప్రాయంతో వర్తకులు యిప్పటికీ క్రొత్త సరుకు తెప్పించటానికి సుముఖంగాలేరు. అందువల్ల ధరలు యింకా కూడా పెరిగే అవకాశం మామూలుగా ఉండాలి. కాని అటువంటి దేమీ జరిగినట్టు కనిపించదు.

ఇందుకు రెండు ముఖ్యమైన కారణాలు చెప్పుతున్నారు. ఇది మామూలుగా వ్యాపారం మందంగా ఉండే సీజన్. క్రొత్త పంట చేతి కొచ్చే రోజులు యింకా మూడునాలుగు వారాలలో ప్రారంభ ప్రజలలో చేతిలో ఉన్న పైకం అర్థంలో పోయి, క్రొత్త పంట తాలూకు పైకం యింకా చేతికి రాని రోజులివి. అందువల్ల ప్రజలు ఎక్కువగా ఖరీదులు చేసే రోజులు కావు యివి. అంతే కాదు. ఆహారి అన్ని వస్తువుల ధరలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు వారికి అవసరమైన వస్తువులన్నీ ఒకే పర్యాయం ఎక్కువగా కొనేందుకు ఆర్థిక స్థోమత లేక కొంచెం కొంచెంగానే కొనుక్కొంటున్నారు. అందువల్ల దుకాణాలలో సరుకు ఎక్కువగా ఖర్చు అయే రోజులు కాదు.

ఇటీవల జరిగిన అలజడుల మూలంగా నాలుగు రోజుల పాటు దుకాణాలన్నీ మూతలు పడ్డాయి. మరి కొన్ని రోజులలో రైళ్లు సవక్రమ పోవటంవల్ల చిన్నచిన్న వ్యాపారస్తులు కాని, వినియోగదారులు కాని, విజయవాడకు రాలేక పోయారు. దుకాణాలు తెరచి ఉన్నా వారెవ్వరూ వచ్చి ఖరీదులు చేయలేదు. అందువల్ల దుకాణాలలో సరుకు అలాగే నిలిచి పోయింది. ఇప్పటికీ గ్రామాల్లో అనేక రకాలైన పదంతులు వ్యాప్తిలో ఉండటం మూలంగా చిన్నచిన్న వ్యాపారస్తులు, ప్రజలు కూడా సరుకులు కొనుక్కోటానికి భయపడుతున్నారని, అందువల్ల వ్యాపారం విరివిగా జరగటం లేదని వర్తకులు చెపుతున్నారు. అందులో యిది శూన్య మాసం కావటంలో, శుభ కార్యాలేవి జరిగేందుకు అవకాశాలు లేక పోవటం వల్ల వ్యాపారం అతి తక్కువగా జరుగుతుందని యీ కారణాలవల్లనే వర్తకులు

# 'పేదరికం నిర్మూలిస్తేనే స్వాతంత్ర్యానికి ప్రయోజనం'

## వర్ధమాన దేశాలకు ప్రధాని ఇందిర విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 14:

వివిధ దేశాలు పేదరికంలో మగ్గుతున్నప్పుడు శాంతి, స్వాతంత్ర్యాలకు అర్థంలేదని, పేదరికంపై జరుగుతున్న యుద్ధాన్ని జయించనిదే, స్వాతంత్ర్యాన్ని కూడా జయించామని మనం చెప్పలేమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ వక్కాణించారు.

నిన్న ఇక్కడ ప్రారంభమైన యుద్ధ తున్న స్థితిలో వున్నదని, నవీకరణశీల వివాదాల మహాసభలో ప్రసంగిస్తూ ప్రధాని సూత్రాలు ఏ విధంగా వున్నప్పటికీ ప్రపంచమైనా విధంగా చెప్పారు. నాలుగురోజులపాటు చరిత్రలో మున్నెన్నడూ లేనంతగా ఈనాడు జరిగే ఈ అంతర్జాతీయ మహాసభకు శ్రీ వి. కె. కృష్ణమేనన్ అధ్యక్షత వహించారు.

అభివృద్ధి చెందిన దేశాలు తమ శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని ప్రపంచంలో నెలకొన్న పేదరికాన్ని అర్థిక అసమానత్వాన్ని రూపుమాపడానికి గాక ఆర్థికవ్యవస్థలు పెరగడానికే వినియోగిస్తున్నవని వివరించారు. అంతే గాక సంపన్న దేశాలు తమ విజ్ఞానాన్ని విచ్చిన్న అస్త్రప్రయోజనాలకే వినియోగిస్తున్నవని కూడా ఆమె ఖండించారు.

యుద్ధ ప్రమాదాన్ని నివారించడంతో మనం మహాసభలు జరపడమేగాక ప్రపంచంలో శాంతి వాతావరణాన్ని సృష్టించేందుకు తగిన చర్యలు గైకొనాలని చెప్పారు.

వివిధ దేశాలమధ్య విభేదాలు వున్నప్పటికీ అంగీకారయుతమైన అంశాలద్వారా ప్రపంచంలో శాంతి నెలకొనేందుకు తన తండ్రి గారైన స్వర్గీయ జవహర్‌లాల్‌నెహ్రూ చేసిన కృషిని ప్రస్తావించి ఈ విధాన శాంతికి దోహదడిందని, కాని దీనికి ఇప్పుడు ప్రపంచంలోతావు లేకుండా పోయిందని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

అంగీకారయుతమైన అంశాలను బలపరచే విధానాన్ని చేపట్టి, అందుబాటులో వున్న వనరులను సాంకేతిక ప్రతిభను అభివృద్ధి ప్రయోజనాలకు వినియోగపడేట్లు కృషి చేయవలసిందిగా మహాసభకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

అర్థికంగానేగాక, తదితర రంగాలలో కూడా తమ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి అవసరమైన శక్తిగాని, స్వాతంత్ర్యంగాని లేక పోవడం వేత వర్ధమాన దేశాలకు వ్యతిరేకంగా కొన్ని శక్తులు పని చేస్తున్నవని ఆమె ఖండించారు.

దోపిడీని, యుద్ధాన్ని కొనసాగించాలన్న శక్తులను ప్రతిఘటించేందుకు బృహత్తరమైన శక్తిని సృష్టించాలని ఉద్బోధించారు.

**కృష్ణమేనన్ ప్రసంగం**

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ వి. కె. కృష్ణమేనన్ ప్రసంగిస్తూ ప్రపంచం నేడు శాంతి, నిశాంతం ఈ రెంటి ధ్యేయంగా రద్దు చేయాలంగు రద్దు చేయాలంగా పిలుపునిచ్చారు. పోలియోలు ఉద్యోగ చేసుకునేనిమిత్తమను విడిచారు. పోలియోలు ఉద్యోగ చేసుకునేనిమిత్తమను రద్దు చేయాలంగా.

# తెలుగు భాషకు మైసూరిటీ

## భాష హోదా

## మద్రాసు ప్రభుత్వ చర్యపై వావిలాల ప్రశంస

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13—కోయంబత్తూరు జిల్లాలోని ప్రాంతాలలో తెలుగును అల్ప సంఖ్యాకుల భాషగా గుర్తిస్తూ, తమ ఆంతోపాటు దానిని ఆ ప్రాంతాలలో అధికార భాషగా వినియోగించుకొనేందాన్ని అనుమతించాలని విన్నయించుకున్నందుకు మద్రాసు ప్రభుత్వాన్ని శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశంసించారు.

మైసూరు, మధ్య ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలోని తెలుగు సర్కిల్లాలో తెలుగు భాషకు ఇలాంటి గుర్తింపు కూడా తెలుగు భాషకు ఇలాంటి గుర్తింపు లభించవలసిందిగా శ్రీ గోపాలకృష్ణయ్య ఆ రాష్ట్ర ప్రభుత్వానికు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో సరాటీ కన్నడం, తమిళ భాషలను ఇరవైకే అల్ప సంఖ్యాకుల భాషలుగా గుర్తించడం జరిగిందని శ్రీ వావిలాల పేర్కొన్నారు.

# హెవీడ్యూటీ ప్రెసుల తయారీ

## హెచ్.యం.టి. సంస్థ యత్నం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13—హెవీడ్యూటీ ప్రెస్సుల తయారీనిమిత్తం, ప్రభుత్వ సంస్థ హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం వారు విదేశ సహకారం కోరి కొన్ని దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు, నే డిక్కడ విడుదలయిన 1965—66 సంవత్సరంపు వార్షిక నివేదిక తెలుపుతున్నది.

అనేకమైన ఆటంకాలు అవాంతరాలు ఎదురైనప్పటికీ, నివేదికలో సమీక్షించబడిన పోయినేడాది హెచ్. యమ్. టి. సంస్థ 38 శాతందాకా విదేశీ సూచక ద్రవ్యం అవసరాలను తగ్గించుకున్నది. హెచ్. యమ్. టి. అల్జీరియాకు, ఇతర ఐరోపా దేశాలకు 73 యంత్రాలను తయారుచేసి సరఫరాచేసినట్లు, ఈ నివేదిక పేర్కొన్నారు.

# ప్రభుత్వంపై ఫతేసింగ్ వత్తిడి

అమృతసర్, నవంబరు 12: పంజాబ్, హర్యానా రాష్ట్రాలమధ్య కల ఉమ్మడి బంధాలను తొలగించాలని, చండీఘర్‌ను, పంజాబీ భాష మాట్లాడే తదితర ప్రాంతాలను పంజాబ్‌లో చేర్చాలని తాము చేసిన సూచన విషయంలో ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు సత్యాగ్రహాలు [illegible] 20 న తలెత్తిన పంజాబ్ పరిస్థితులపై అకాలీ నాయకుడు సంతోఖ్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

# పశుగణాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

## గోసంవర్ధన వారోత్సవాల సందర్భంగా ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు14:

బలిష్టమైన పశుగణాన్ని పరిరక్షించేందుకు, పెంపొందించేందుకు, ప్రణాళికాబద్ధంగా, శాస్త్రీయంగా కృషి చేయవలసిందని, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ నిన్న ప్రజలను కోరారు.

గోసంవర్ధన వారోత్సవాల సందర్భంగా అకాశవాణిలో ప్రసంగిస్తూ, పశు సంపద తరుగుదలకు అతీతమైనది కాదని ఆయన అన్నారు. పశువుల ఉత్పాదకతలో అగుపించే క్షీణదశను, గ్రామ పట్టణ ప్రాంతాలలోని ప్రజాక్షీకం విరోధిస్తుందనే తమ విశ్వాసమని ఆయన చెప్పారు.

పశువులకు చాలినంత ఆహారం లేకపోవడం, బలవర్ధకాహారలేమివల్ల ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు చైతన్యవంతమైన బృహత్ కార్యక్రమం ప్రారంభించవలసిన సమయం ఆసన్నమైందని డాక్టర్ జకీర్ హుస్సేన్ అన్నారు. పశుగ్రాసం వనరులు తక్కువగా కావటమే గాక, అత్యవసరమైన పోషకాహారలేమి కూడా పశువుల ఉత్పాదక శక్తిని క్షీణించడానికి కారణమని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కార్యకలాపాలకు సంబంధించిన పశు సంవర్ధన తదితర అనుబంధకార్యక్రమాల మధ్య సామరస్యపూర్వకమైన సమన్వయం ఉండాలని ఉపరాష్ట్రపతి కోరారు.

ఈ సంవత్సరం ఉత్సవాలకు "బలవర్ధక ఆహారం ఉత్పత్తిని పెంచుతుంది" అన్న నినాదాన్ని ఎన్నుకున్నందుకు గోసంవర్ధన కేంద్ర మండలిని ఆయన అభినందించారు.

—:o:—

# ఉయ్యూరు భూమి తనఖా బ్యాంకు

## కొత్తపాలకవర్గం ఎన్నిక

ఉయ్యూరు, నవంబరు 14: ఉయ్యూరు సహకార భూమితనఖా బ్యాంకు మూడవ పాలకవర్గ సభ్యుల ఎన్నికను ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఆదినారాయణరావు యిటీవల జరిపారు. బ్యాంకు సభ్యులు 3022 మందిలోను 2417 మంది పాల్గొన్నారు.

ఈ ఎన్నికలో యిరా క్రింది వారు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు: శ్రీయుతులు కనక మేడల వెంకటేశ్వరరావు, సూర్యదేవర జగన్మోహనరావు, గురజాడ నరసింహరావు, చలసాని వెంకటకృష్ణయ్య అడుసుమిల్లి తిరువలరావు వంకనేని నాగభూషణం, అడితం కనకవీరభద్రరావు, పుట్టగుంట ఆంజనేయులు, శిరిపురపు సూర్యనారాయణ.

ఈ డైరెక్టర్లు సమావేశమై శ్రీ కనక మేడల వెంకటేశ్వరరావును అధ్యక్షుడుగాను శ్రీ పుట్టగుంట ఆంజనేయులును ఉపాధ్యక్షుడుగను, శ్రీ గురజాడ నరసింహారావు కోశాధికారిగాను ఎన్నికయ్యారని కార్యదర్శి శ్రీ పి.సి.యం. వెంకటరత్నం తెలియజేశారు.

# ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై కేంద్రం అసమంజస వైఖరి

## పార్లమెంటుసభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి విమర్శ

కడప, నవంబరు 13: విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం స్థాపన విషయంలో ప్రధాన మంత్రి అవలంబించిన అసమంజసమైన వైఖరిని పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి నిరసించారు.

ఉక్కు కర్మాగారం కావాలన్న అఖిలాంధ్ర ప్రజానీకం కోర్కెను సాధించేందుకు ఆంధ్ర కాంగ్రెసు అసమసభ్యులు, లోక్‌సభలో ఆంధ్రసభ్యులు సమైక్యంగా ధైర్యంగా గట్టిగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఈశ్వరరెడ్డి తమ ప్రకటనలో యింకా యిలా పేర్కొన్నారు: "విశాఖలో ఉక్కు కర్మాగారం స్థాపన విషయంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రతికూల వైఖరినివలంబించడము దురదృష్టకరము. కిశాలీ, దుర్గాపూర్, రూర్కెలా, బొకారో విషయంలో సాంకేతిక నిపుణుల అభిప్రాయము అనుకూలంగా వుండినప్పుడు, దానిని కేంద్రప్రభుత్వము ఏ విధంగాను ఆక్షేపించ లేదు. అలాంటప్పుడు బిదర ఉక్కు కర్మాగారం స్థాపన విషయంలో సాంకేతిక నిపుణుల అభిప్రాయ మును యిప్పుడెందుకు తిరస్కరించాలి. విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్‌లో వుండడం వల్లనేకదా? విశాఖలో బిదర ఉక్కు కర్మాగారం స్థాపనకు హామీ యివ్వలేకపోవడానికి నిధుల కొరతను ప్రధాన కారణంగా చెప్పారు. ఇది నమంజసమైనదే కాదు. అయినా ప్రస్తుతానికి వాదంకోసం ఆకారణమును అంగీకరించినా, నిధులలభ్యమైనప్పుడు కేంద్ర ప్రభుత్వము సాంకేతికనిపుణుల అభిప్రాయమును గౌరవించి అందుకు కట్టుబడి వుంటుందని స్పష్టంగా ప్రభావమంత్రి ప్రకటించరాదా? వ్యాయమైన కోర్కెలను నెత్తిపించే పాక్కు అంధ్రులకు లేదని కేంద్ర ప్రభుత్వము భావిస్తున్నట్లు అనుకోవలసి వచ్చింది. కేంద్రానికి అలాంటి భావము లేనట్లయితే, ఉక్కు కర్మాగార విషయంలో యితర రాష్ట్రాల వాదాలను బాగా ప్రచారంలోకి తెచ్చి భారాన్ని ప్రధాన మంత్రి సంతోషంగా ఎందుకు వహించాలి? ఇతర వాదాన్నిటిని ప్రక్కకు నెట్టివేసి సాంకేతిక నిపుణుల అభిప్రాయానికి కట్టుబడి దానిని నిజాయితీగా అమలుజరుపడం ప్రధానిగా ఆమె ప్రాథమిక విధ్యుక్తధర్మము కాదా? సాంకేతిక నిపుణుల అభిప్రాయం మనకు అనుకూలంగా లేకపోతే విశాఖలో ఉక్కు కర్మాగారం స్థాపనకు మనము వోకెత్తే వాళ్లమే కాదు. భారతప్రభుత్వం సంప్రతిలించిన సాంకేతిక నిపుణులు విశాఖపట్నానికి ప్రాధాన్యత విస్తున్నప్పుడు, సేలంలో ఉక్కు కర్మాగారం స్థాపన తథ్యమని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు ప్రకటించడం వింతగావుంది. ఉన్నత హోదాలలో వున్నవారే యిలాంటి సంకుచిత స్వాంయిలకుదిగజారితే మద్రాసు ముఖ్యమంత్రి, పరిశ్రమలమంత్రిని, ఆయన అనుచరులను నిందించిలాభమేమిటి? అలాంటి ప్రకటనలను చేసిన శ్రీమతిఇందిరాగాంధి ఎందుకు మనసు వున్నదీ తెలిసిన విషయమే.

ఉక్కు కర్మాగారం విషయంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కేంద్రమంత్రి శ్రీ ఎస్. నంజీవరెడ్డి తాము చేయవలసింది చేయలేకపోయారు. హిందీ ఆందోళన సందర్భంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం వ్యవహరించిన విధంగా వీరు యిద్దరు కూడా ఇప్పుడు వ్యవహరించివుంటే ఆంధ్రుల న్యాయమైనకోర్కె అంగీకరించబడివుండేది."

# ఈ ఏడు ఆహారోత్పత్తి 8.5 కోట్ల టన్నులు

## రాజ్యసభలో ఎస్. డి. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 14:

ఈ ఏడాది దేశంలో ఎనిమిది కోట్ల నుంచి 8.5 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి కాగలవని తాజాగా వేసిన అంచనాలు తెలుపుతున్నవనీ, అయితే ఈ ఏడాది మిగతా కాలంలో వాతావరణ తదితర పరిస్థితులపై ఈ ఉత్పత్తి ఆధారపడి వున్నదనీ, ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ డి. సంజీవయ్య ప్రశ్నలకు సమాధానమిస్తూ, దేశంలో పంటపై అధికారులు వేసిన అంచనాలకు, వాస్తవంలో ఉత్పత్తికి మధ్య తీవ్ర వ్యత్యాసం కనిపిస్తున్నదని, నవీన అహార వ్యవసాయ పంథ నుంచి ఆహార మంత్రిత్వ శాఖకు ఒకార్థ సూచనం అందినదని సభ్యుడు చేసిన ఆరోపణను ఆయన ఖండించారు.

—:o:—

# పార్లమెంటు రద్దుకు సుకర్ణో విఫలయత్నం

జకార్తా, నవంబరు 13: తూర్పు జావాలోని మలాంగ్ నగరం మేయరును సాయుధ కమ్యూనిస్టులు అపహరించుకు పోయారని ఇండొనేసియా సైనిక దళాల పత్రిక నిన్న ప్రకటించింది.

పార్లమెంటును రద్దు చేయాలని అధ్యక్షుడు సుకర్ణో చేసిన ప్రయత్నాన్ని సైన్యాధికారులు భగ్నం చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి మేజర్ జనరల్ సుల్‌జిటో నిన్న ఇక్కడ ప్రకటించారు.

# భారత మాత ఉత్తమ పుత్రుడు

## నెహ్రూకు ఢిల్లీమహాసభ జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 13 నే డిక్కడ ప్రారంభమైన అంతర్జాతీయ యుద్ధ ప్రమాద నివారణ మహాసభలో పాల్గొన్న పలుగురు ఖండాల ప్రతినిధులూ జవహర్‌లాల్ నెహ్రూకు శ్రద్ధాంజలులను ఘటించారు.

ప్రసంగం బాగుగా అభినందించడానికి [illegible] నూనూగుమీయారు.

అలాగే రిగ్ ప్రతినిధి డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రపంచంలో సాగుతున్న శాంతి సాధన ఉద్యమమే శాంతి దూతకు నిరంతరమైన జోహార్లు అని అన్నారు.

చెకొస్లొవాకియా ప్రతినిధి ప్రొఫెసర్ జోసెఫ్ లూకాస్ ప్రసంగిస్తూ, 1938 లో హిట్లర్‌ను మంచి చేసుకోవడంకోసం చెకొస్లొవాకియాను మోసం చేయవద్దని శ్రీ నెహ్రూ బ్రిటన్‌కు చేసిన హెచ్చరికను తమ ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు.

సింహళానికి చెందిన రెవరెండ్ ఇంద్ర సారదీలో ప్రసంగిస్తూ, గౌతమ బుద్ధ, ఖోకుని వలె నెహ్రూ కూడా భారతమాత ఉత్తమ పుత్రుడని జోహార్లర్పించారు.

—:o:—

# కెప్టెన్ కంటానీ మృతి

గురుదాసపూర్, నవంబరు 13: సైనికాధికారి కాప్టెన్ ఆర్. ఎస్. ఆర్. కంటానీ నేడు నెత్తురుమడుగులో చనిపోయి పడివుండటం కనుగొన్నారు.

ఒక రివాల్వర్ తూటా ఆయన నుదురులో కనిపించిందని పోలీసులు చెబుతున్నారు.

ఆయన మృతదేహాన్ని శవపరీక్షకోసం స్థానిక పౌరఆస్పత్రికి తీసుకువెళ్ళారు.

కేసు విషయంలో దర్యాప్తు జరుగుతోంది.

# దేశవ్యాప్తంగా సెకండరీ అధ్యాపకుల బైఠాయింపు సమ్మె

## డిసెంబరు 18 న నిర్వహణకు అఖిల భారత ఉపాధ్యాయ సమాఖ్య నిర్ణయం

కలకత్తా, నవంబరు 13: దేశవ్యాప్తంగా సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు, అన్ని రాష్ట్రాల రాజధానులలోనూ, ముఖ్యమైన పట్టణాలలో డిసెంబరు 18 న తేదీన 12 గంటల పాటు బైఠాయింపు ప్రదర్శన నిర్వహిస్తారని అఖిల భారత సెకండరీ పాఠశాల అధ్యాపకుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రనాథ్ నేడు ఇక్కడ చెప్పారు.

ఉపాధ్యాయుల సమాఖ్య కార్యవర్గం చేత ఇక్కడ సమావేశమైన ఈ నిర్ణయం చేసినట్లు శ్రీ సుప్రకాశ్ విలేకరులతో చెప్పారు. ఉపాధ్యాయుల ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచాలని, విద్యా విధానాన్ని అభివృద్ధిపరచాలని, మరికొన్ని ఇతర కోరికలతో పాటు ఈ సమాఖ్య మాచిస్తోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న "కర్మాగారాలు" మాదిరిగా ఉపాధ్యాయులు నిర్వహించాలని అయన పేర్కొన్నారు.

# వర్షాపాతంవల్ల తోట కార్మికుల దురవస్థ

కోయంబత్తూరు, నవంబరు 14: [illegible] యిటీలో కురిసిన భారీ వర్షాల వల్ల రాజపోకడ అవ్యవస్థలు ఏర్పడటం వల్ల ఎస్టేట్లను చేరిన తాలూకు 15 వేలమంది కార్మికులు కదలకుండా మూలుగుతూ అక్కడనే ఉండి పోవలసి వచ్చింది. వీరికి వార్తలు అందాయి.

తమలో అభ్యంతరాలు తొలగించటానికి వారం రోజులు పడుతుందని తెలుస్తున్నది.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S Sambhu Prasad, Phone : Vijayawada 5567, 5326.

# విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి చిత్తూరుజిల్లా పరిషత్తు విజ్ఞప్తి

తిరుపతి, నవంబరు 13: పరిశ్రమైన బిదర ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేయాలన్న ఆంధ్రుల "న్యాయమైనమైన కోరిక"ను మన్నించవలసిందని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ చిత్తూరు జిల్లా పరిషత్తు నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ కర్మాగారం విషయంలో ప్రధాన మంత్రి, ఉక్కు శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పార్లమెంటులో చేసిన ప్రకటనలు [illegible] తీర్మానంలో పేర్కొన్నది.



FDS. AGM. 475 TE





కొత్త ఫ్లోరా టివియస్ రిట్రెడా?

ఏమో యజమానికే తెలియాలి

మీవంటి విచక్షణగల కారు యజమాన్లు పైర్లను రిట్రెడ్ చేయించుకొని వాటివల్ల పూర్తి ప్రయోజనం పొందగోరుతారు. అయితే, రిట్రెడ్ అని స్పష్టంగా కనిపించే పైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ రిట్రెడ్ పైర్లు కొత్తవిలాగే కనిపిస్తయి; అవి రిట్రెడ్‌లని మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లోకల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)

స్టాకిస్టులు: బెంగళూరు - కోయంబత్తూరు - మద్రాసు - పుదుక్కోట్టై - పిరింధాకాడు - తిరువళ్ళవరి.

JW7-81-376

రోజంతా కష్టించి,
అలసి, సొలసిన తర్వాత...

కుటుంబమంతా ఒకచోటచేరి కులాసాగా ఎంతో ప్రేమతో ఒకరితో ఒకరు కబుర్లు చెప్పుకుంటారు....

మీ ప్రేమకు పాత్రులైన మీ మీద ఎంతో విశ్వాసంతో. మీరు చేసే వాగ్దానాలన్నీ అమలు జరుపగలరని ఆశిస్తారు....

మీరుకూడా ఎంతో ఆశతో వుంటాయి... మీరు చిరకాలంగా కంటున్న కలలన్నీ ఫలించగలవని, మీ కష్టాలు వ్యర్థం కావని అనుకుంటారు.

భవిష్యత్తుపై మీకు నమ్మకం వుంది.... ఆత్మ విశ్వాసంకూడా వుంది .... జీవిత భీమాలో మీకు నమ్మకం వుంది. ఏం జరిగినా సరే మీకు, మీ ఆత్మీయులకు ఎండోమెంట్ పాలసీ పూర్తి రక్షణ చేకూర్చగలదని మీకు తెలిసి వుండడమే కారణం.

జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు